## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

- రాజ్యాంగంలో ప్రతి ఒక్కరికి సమాన హక్కులు కల్పించారు
- కూటమి ప్రభుత్వం అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలు చేస్తోంది
- శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



**అనంతపురం డిసెంబర్ 06 నవభూమి** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి శింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ దేశ రాజ్యాంగ నిర్మాత,స్ఫూర్తి ప్రదాత అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ, ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడుతూ,ప్రజలు కోరిన పాలనను అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలియజేశారు. ఈరోజు మహిళలు రాజకీయంగాను, సామాజికంగా గాను, పురుషులతోపాటు సరి సమానంగా భారతదేశంలో స్థిరపడినారు అంటే కేవలం అంబేద్కర్ కృషి వల్ల అన్నారు. దళితులు సగర్వంగా తలెత్తుకొని జీవన విధానాన్ని కొనసాగిస్తున్నారు అనే అంశాన్ని.. ప్రతి ఒక్క మహిళ గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని ఈ సందర్భంగా శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ అంబేద్కర్ ని ఉద్దేశించి ఇలా కొనియాడుతూ ఆయనను స్మరించుకుంటూ నివాళులర్పించారు. గత ప్రభుత్వంలో అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి విరుద్ధంగా పాలన చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు,కార్యకర్తలు, దళిత గిరిజన ప్రజా సంఘాల నాయకులు కలిసి పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధన కోసం

# చంద్రబాబు నిరంతరం శ్రమిస్తున్నారు

- అంబేద్కర్ చిత్రపటానికి నివాళి అర్పించిన మంత్రి పొంగూరు నారాయణ

**నెల్లూరు,డిసెంబర్ 6,(నవభూమి)::** అణగారిన వర్గాల గుండె దివ్వెలు వెలిగించిన భానుడు అంబేద్కర్ అని మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఏసీ నగర్లోని బిసికేసి కళ్యాణ మండపంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. చిత్రపటానికి మంత్రి పొంగూరు నారాయణ పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ అంబేద్కర్ పోరాటమంతా బహుజనుల రాజ్యాధికారం దిశగానే సాగిందన్నారు. అణగారిన వర్గాల గొంతుకను వినిపించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని,ఆయన ఆశయాల సాధన కోసం సీఎం చంద్రబాబు నాయుడు నిరంతరం శ్రమిస్తున్నారని వెల్లడించారు. గత ప్రభుత్వాలు అంబేద్కర్ ఆశయాలపై నీళ్ళు చల్లాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబేద్కర్ పోరాటపటిమను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.






## జిల్లా పర్యాటక రంగ అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ

# రూపొందించాలి

- సంబంధిత అధికారులకు ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఆనంద్



**నెల్లూరు,డిసెంబర్ 6,(నవభూమి)::** నెల్లూరు జిల్లా పర్యాటక రంగ అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ ఛాంబర్ లో పర్యాటక రంగ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఓ ఆనంద్ మాట్లాడుతూ జిల్లాలో పర్యాటక, దేవాదాయ, అటవీశాఖ పరిధిలోని దర్శనీయ ప్రదేశాల పూర్తి సమాచారాన్ని ఆన్లైన్లో వికీపీడియాలో అప్లోడ్ చేయాలని సూచించారు. నెల్లూరు జిల్లాలో టూరిజం అడ్వెంచర్ స్పోర్ట్స్,రోప్‌వే ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. నెల్లూరు జిల్లాలో ప్రాముఖ్యమైన, బారాషహీద్ దర్గా,సైన్స్ మ్యూజియం,చిల్డ్రన్స్ పార్క్,నగరవనం వంటి చారిత్రాత్మక,పర్యాటక ప్రదేశాల ను విద్యార్థులందరూ సందర్శించేందుకు ఏర్పాటు చేయాలన్నారు. ఈ ప్రదేశాల్లో ఏవైనా పనులు పెండింగ్లో ఉంటే వెంటనే పూర్తి చేయాలని సూచించారు. భవిష్యత్ తరాలకు పర్యాటక రంగం గొప్పతనం తెలిసేలా జిల్లాలోని చారిత్రాత్మక, ఆధ్యాత్మిక ప్రదేశాల ప్రాధాన్యత తెలిసేలా డాక్యుమెంట్లను తయారుచేసి సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేసేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ చెప్పారు. సోమశిల ఫారెస్ట్ భూములలో టూరిజం అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేయాలన్నారు. ఉదయగిరి దుర్గం వద్ద రోడ్ల అభివృద్ధికి మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం ద్వారా అవసరమైన అనుమతులు మంజూరు చేస్తామని చెప్పారు. ఆర్కియాలజీ శాఖ పరిధిలో జిల్లాలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను గుర్తించి కేంద్ర ప్రభుత్వానికి నివేదిక పంపాలని సూచించారు.

పెంచలకోన,బారాషహీద్ దర్గా, పల్లిపాడు ప్రాంతాల అభివృద్ధికి డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ లు తయారు చేయాలని ఆదేశించారు. నెల్లూరు నగరంలోని స్వర్ణాల చెరువు నరసింహ కొండ,జొన్నవాడ రోప్ వే,అడ్వెంచర్ స్పోర్ట్స్ ఏర్పాటుకు భూములను గుర్తించాలని చెప్పారు.

టూరిజం,ఎండోమెంట్,ఫారెస్ట్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధి తీసుకోవాల్సిన చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈ సమావేశంలో ఏపీ టూరిజం రీజనల్ డైరెక్టర్ రమణ ప్రసాద్,డీఎం టూరిజం శ్రీనివాస్,జిల్లా అటవీ శాఖ అధికారి మహబూబ్ బాషా, డిపిఓ శ్రీధర్ రెడ్డి,డీఈవో బాలాజీ రావు,సోమశిల ఎస్ ఈ వెంకట రమణా రెడ్డి, ఎండోమెంట్స్,ఇరిగేషన్, టూరిజం తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మన ఆస్తిపై మనదే హక్కు



# కొమిరేపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం

## కొమిరేపల్లిలో అంబేద్కర్ 68వ వర్ధంతి





**దెందులూరు.డిసెంబర్ 6 నవభూమి** ప్రపంచ మేధావి.భారత రత్న. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలని ఎస్సి, బీసీలకు రాజ్యాధికారం వచ్చిన నాడే డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోరిక నెరవేరుతుందని అంబేద్కర్ యువజన సంఘం నాయకులు. మాల సేన జిల్లా కార్యదర్శి గంటా పందు అన్నారు. శుక్రవారం దెందులూరు మండలం కొత్తగూడెం పంచాయతీ పరిధిలోని కొమిరేపల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ప్రపంచ మేధావి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఏలూరు జిల్లా మాలసేన జిల్లా కార్యదర్శి గంటా పందు అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. స్వాతంత్రం వచ్చి ఇన్ని రోజులైనాప్పటికీ అగ్రవర్ణాలు దళితులను ఇప్పటికీ చిన్నచూపే చూస్తున్నారని ఎస్సీ, బిసి మైనార్టీల ఐక్యతతో రాజ్యాధికారాన్ని పూర్తిస్థాయిలో చేపట్టవలసిన అవసరం ఉందని గంటా పందు అన్నారు. ఈ కార్యక్రమంలో కొమిరేపల్లి గ్రామ అంబేద్కర్ సంఘం నాయకులు బురుగు చార్లెస్. గుర్రం వెంకటేష్. కొండ బత్తుల గణేష్ తదితరులు పాల్గొన్నారు

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి

## దళిత సేన రాష్ట్ర కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి ఘన నివాళి

**దెందులూరు డిసెంబర్ 6 నవభూమి** భారతరత్న రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వలనే ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు రాజ్యాంగ పదవులు అనుభవించగలుగుతున్నారని ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు పని చేద్దామని దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు జిజ్జువరపు రవి ప్రకాష్ అన్నారు. శుక్రవారం ఏలూరులోని దళిత సేన రాష్ట్ర కార్యాలయం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి ఘన నివాళి అర్పించిన దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు జుజ్జువరపు రవి ప్రకాష్, ఏలూరు జిల్లా దళిత సేన అధ్యక్షులు సిఖకోల్లు స్టాలిన్ ఏలూరు జిల్లా దళిత సేన మహిళా అధ్యక్షురాలు బేతాళ జయసుధ, లింగపాలెం మండల దళిత సేన బీసీ సెల్ అధ్యక్షులు కొప్పుల నాగేందర్, ఉంగుటూరు మండల దళిత సేన గౌరవ అధ్యక్షులు మాజీ సర్పంచ్ ముప్పిడి వెంకటేశ్వరరావు ఈ సందర్భంగా రవి ప్రకాష్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనలో భాగంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని రాజ్యాంగాన్ని పరిరక్షించటానికి ప్రతి ఒక్కరు సైనికుల్లా పని చేయాలని రవి ప్రకాష్ పిలుపునిచ్చారు పేర్కొన్నారు.




# మన ఆస్తిపై మనదే హక్కు

- ◆ భూతగాదాలులేని ఆంధ్రప్రదేశ్‌గా మార్చాలన్నదే చంద్రబాబు ఆశయం
- ◆ ఆస్తి తగదాలతో తగ్గుతున్న కుటుంబ సంబంధాలు
- ◆ రెవిన్యూ సదస్సులో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వెల్లడి

**అనంతపురం డిసెంబర్ 06 నవభూమి** మన పూర్వీకుల నుంచి వంశపార్యంగా వచ్చిన మన ఆస్తికి మనమే హక్కుదారులమని అని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు.పుట్టపర్తి నియోజకవర్గం లోని పుట్టపర్తి మండలంలోని కొట్లపల్లి పంచాయితీలోని సచివాలయం వద్ద శుక్రవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడారు. భూ తగాదాలు లేని ఆంధ్రప్రదేశ్ గా మార్చాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాల్లో భూతగాదాలు లేని రాష్ట్రంగా మార్చేందుకు ఈ రెవిన్యూ సదస్సులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామాల్లో ఆస్తుల సంబంధించిన విషయాలలో కుటుంబ సభ్యుల మధ్య సంబంధాలు పూర్తిగా తగ్గిపోతున్నాయని అన్నారు. మానవ సంబంధాలు దెబ్బతినకుండా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ లు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పంచాయతీల్లో రెవిన్యూ సమస్యలు పరిష్కారం చూపాలని ఒక గొప్ప కార్యక్రమాన్ని చేపట్టినందుకు ఎమ్మెల్యే కి నియోజకవర్గ ప్రజల తరపున వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రంలో భూ దందాలు, అరాచకాలు, దౌర్జన్యాలు పెట్రేగిపోయాయని గుర్తు చేశారు. గ్రామాల్లో ఎక్కడ చూసినా భూ సమస్యలు అధికంగా ఉన్నాయని చెప్పారు. గత వైసిపి పాలనలో అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీసుకొచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ వల్ల ప్రజల ఆస్తులకు భద్రత లేకుండా పోయిందని టిడిపి అధికారంలోకి రాగానే దాన్ని రద్దుచేసి విషయాన్ని ఎమ్మెల్యే గుర్తు చేశారు. అప్పటి ప్రభుత్వంలో మన ఆస్తుల రికార్డుల్లో వైసీపీ పెద్దల ఫోటోలు పెట్టుకుని ప్రచార యావ తో భారీగా నిధులను దుర్వినియోగం చేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అలాంటి వాటికి ఫుల్ స్టాప్ పెట్టిందని ఎమ్మెల్యే వెల్లడించారు. వైసిపి నేతల నిర్వహణ వల్ల రాష్ట్రంలో భూ రికార్డులు తారు మారయ్యాయని పేర్కొన్నారు. ఆస్తుల విషయాల్లో చిన్న చిన్న సాంకేతిక కారణాలతో అసలైన భూ హక్కుదారులు కాకుండా ఇతరులు భూమిని కాజేసే విధంగా ఒక భూ మాఫియా రాష్ట్రంలో నడిచిందని పేర్కొన్నారు. ఈ మాఫియా రాజ్యానికి ఫుల్ స్టాప్ పెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో మంచి ఉద్దేశంతో రెవిన్యూ సదస్సులు ఏర్పాటు చేసి అసలైన భూహక్కుదారులకు రక్షణ కవచంగా నిలిచారని కొనియాడారు. రెవెన్యూ సదస్సులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఆర్డీవో సువర్ణ మాట్లాడుతూ గ్రామాల్లో భూ సమస్యలు లేకుండా చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసిందని ప్రతి ఒక్క రైతు ఈ సదస్సుకు హాజరై తమ భూ సమస్యలను పరిష్కరించుకోవాలని రైతులకు పిలుపునిచ్చారు. అనంతరం రైతుల నుంచి అర్జీలను స్వీకరించి అక్కడికక్కడే లబ్ధిదారులకు పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆర్డీవో సువర్ణ , తహసిల్దార్ అనుపమ ఇతర రెవిన్యూ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






## అగ్ని ప్రమాదానికి గురైన కుటుంబాలకు

# ఎమ్మార్పీఎస్ నాయకులు ఆర్థిక సాయం

**ఉప్పలగుప్తం (నవభూమి)** ఇటీవల అయినవిల్లి మండలం చిన్న కొత్తలంక జాంబ వారి పేటకు చెందిన కుటుంబాలు అగ్ని ప్రమాదం గురైన ఇల్లు దగ్ధం కుటుంబానికి ఉప్పలగుప్తం గ్రామపంచాయతీ చెందిన ఎమ్మార్పీఎస్ ఆర్థిక సాయం చేసి అండగా నిలిచారు ఈ కార్యక్రమంలో అమలాపురం తెలుగుదేశం ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి వంగలపూడి నరసింహమూర్తి, మండల ఎమ్మార్పీఎస్ నాయకులు సత్తాల దుర్గారావు, చుట్టుగుళ్ళ సత్తిబాబు, పెదపూడి బాబి, అర్జునరావు, మంద శ్రీను ఆదినారాయణ, రాజు తదితరులు పాల్గొన్నారు





# దుగ్గిరాల డెంటల్ కాలేజీలో న్యాయవాదుల జాతీయ సదస్సు

## దుగ్గిరాల డెంటల్ కాలేజీలో 3 రోజులపాటు జాతీయ సదస్సు



**దెందులూరు డిసెంబర్ 6 నవభూమి** దేశంలోని కతోలిక గురువులు కన్నె స్త్రీలు న్యాయవాదులుగా రాణిస్తున్న అందరిని జాతీయస్థాయిలో వివిధ రాష్ట్రానికి చెందిన న్యాయవాదులైన గురువులు కన్నె స్త్రీలు 130 మంది న్యాయవాదులకు దెందులూరు నియోజకవర్గం లోని పెదవేగి మండలం దుగ్గిరాల సెయింట్ జోసెఫ్ డెంటల్ కాలేజీ ఆవరణలో జాతీయ న్యాయవాదుల సదస్సు నిర్వహిస్తున్నారు. ఏలూరు అగ్ర పీఠాధిపతి మరియు విశాఖ అగ్ర పీఠం అపోస్తలిక పాలనధికారి రెవరెండ్ ఫాదర్ బిషప్ జయరావు పొలిమేర ఆధ్వర్యంలో మూడు రోజులపాటు జాతీయ సదస్సును దుగ్గిరాల సెయింట్ జోసెఫ్ జనరల్ కాలేజీ ప్రాంగణంలో నిర్వహిస్తున్నారని ఏలూరు పీఠాధిపతి పొలిమేర జయరావు తెలిపారు. ఈ సదస్సులో ఒంగోలు సెషన్స్ జడ్జి దున్న రాములు. ఏలూరు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కోనే సీతారాం ప్రముఖ న్యాయవాది రోనాల్ రాజు. మద్రాస్ హైకోర్టు సీనియర్ అడ్వకేట్ ఐసాక్ మోహన్లాల్ తో పాటు వివిధ రాష్ట్రాలకు చెందిన హైకోర్టు సుప్రీంకోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న న్యాయవాదులు పాల్గొంటారని విష పంచ్ పిఆర్వో రెవరెండ్ ఫాదర్ ఇమ్మనియేలు. బిషప్ కార్యాలయ కోఆర్డినేటర్ ఫాదర్ బాల డెంటల్

# అక్కిరెడ్డిగూడెంలో నూతన ఆర్సిఎం దేవాలయం ప్రారంభోత్సవం

**దెందులూరు డిసెంబర్ 6 నవభూమి** దేవునికి నీతి నిజాయితీలతో సేవాదయాగుణంతో మంచి మార్గంలో ప్రయాణించేవారు అంటే చాలా ఇష్టమని ఆధ్యాత్మిక మన మనిషి జీవితాల్లో మంచి ఉన్నత స్థితికి తీసుకు వెళ్తుందని ఏలూరు ఆర్.సి.యం పీఠాధిపతి విచారణ గురువు డాక్టర్ పొలిమేర జయరావు అన్నారు. మండలంలోని గాలాయగూడెం శివారు అక్కిరెడ్డిగూడెం గ్రామంలో నిర్మించిన నూతన ఆర్సియం దేవాలయాన్ని శుక్రవారం ఆర్.సి.యం ఏలూరు పీఠాధిపతి పొలిమేర జయరావు ప్రారంభోత్సవం చేశారు. నాగుల దేవుని పాడు విచారణ కర్త ఫాదర్ ఇంటి జేవియర్ సంఘస్తులు ఆధ్వర్యంలో నూతన దేవాలయం ప్రారంభోత్సవం జరిగింది .పీఠాధిపతి పొలిమేర జయరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దేవునికి ఇష్టమైన రీతిలో జీవించాలన్నారు. కార్యక్రమంలో సెయింట్ జోసెఫ్ డెంటల్ కాలేజీ కరస్పాండెంట్ ఫాదర్ జి మోజెస్ ఫాదర్ బాబు జార్జ్ . ఫాదర్ డాక్టర్ పి బాల ఇతర దేశ ప్రతినిధులు ఫాదర్లు ఉపదేశికులు తదితరులు ఉన్నారు.





### వ్యవస్థల్ని విధ్వంసం చేస్తూ చట్టాలను ఉల్లంఘించి

# పాలన సాగించారు

- ◆ అందుకే వైసీపీ నాయకులు జైలు బాట పట్టారు.. ఎమ్మెల్యే దగ్గుపాటి
- ◆ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి
- ◆ కూటమిప్రభుత్వం వచ్చాకే అంబేద్కర్ రాజ్యాంగం కనిపిస్తోందన్న ఎమ్మెల్యే



**అనంతపురం డిసెంబర్ 06 నవభూమి** వ్యవస్థల్ని విధ్వంసం చేస్తూ.. చట్టాలను, రాజ్యాంగాన్ని ఉల్లింఘిస్తూ వైసీపీ పాలన సాగిందని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం నగరంలో జరిగిన అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జడ్పీ కార్యాలయం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ తో పాటు అర్బన్ నియోజకవర్గ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ గత ఐదేళ్లలో అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఎక్కడా అమలు కాలేదని.. జగన్ రాజ్యాంగం మాత్రమే నడిచిందన్నారు. హైకోర్టు ఉత్తర్వులను సైతం బేకాతరు చేస్తూ.. చట్టాలను రాజ్యాంగాన్ని ఉల్లంఘించి పాలన సాగించారన్నారు. అందుకే ఇప్పుడు వైసీపీ నాయకులంతా జైలు బాట పట్టారన్నారు. వైసీపీ ప్రభుత్వంలో వ్యవస్థల్ని నిర్వీరం చేసి పాలన సాగించారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాకే అసలైన అంబేద్కర్ రాజ్యాంగాన్ని ప్రజలు చూస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో సుపరిపాలన సాగుతోందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శులు బుగ్గయ్య చౌదరి, తలారి ఆదినారాయణ, మాజీ మేయర్ స్వరూప, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీ నరసింహా, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, కార్పొరేషన్ డైరెక్టర్లు పోతుల లక్ష్మీనరసింహా, కడియాల కొండన్న, పి ఎల్ ఎన్ మూర్తి, పరమేశ్వర్, తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుల్జాపూర్ స్వప్న, మాజీ కార్పొరేటర్ సరిపూటి రమణ, టిడిపి రాష్ట్ర నాయకుడు గంగారం, పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కూచి హరి, క్లస్టర్ ఇంచార్జ్ వన్నూరప్ప, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కృష్ణకుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు నెట్టెం బాలకృష్ణ, ఈడిగ నాగభూషణం, మున్వర్, సుంకన్న, చెరుకు తోట పవన్ కుమార్, డాక్టర్ లక్ష్మీప్రసాద్, మనోహర్, బెస్త పవన్, ఇస్మాయిల్, ఓంకార్ రెడ్డి, సిరిసాల రాంబాబు, కంటాదేవి, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### ఆంధ్ర విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో

# బిఆర్ అంబేద్కర్‌కి ఘననివాళి







**దెందులూరు.డిసెంబర్ 6నవభూమి** ఆంధ్ర విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఏలూరు జిల్లాలోని పలుచోట్ల, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారి వర్ధంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ఉన్న అన్ని కేంద్రాల్లో ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు .ఈ సందర్భంగా ఏలూరులోని వన్ టౌన్ లో బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఆంధ్ర విద్యార్థి సంఘం నేతలు, మీడియాతో మాట్లాడారు. ఏలూరు నియోజకవర్గ కన్వీనర్ రోహిత్ మాట్లాడుతూ, “డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సామాజిక న్యాయం కోసం అనేక పోరాటాలు చేశారు. అయితే, ఇప్పటికీ అనేక ప్రాంతాల్లో విద్య మరియు వైద్య సదుపాయాలు పూర్తిగా అందడం లేదు. ప్రభుత్వానికి ఈ అంశంపై చైతన్యం కలిగించి, తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం” అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రోహిత్ ప్రభుదాసు తో పాటు సాయి మనోజ్, కిషోర్, సోను బాబు తదితరులు పాల్గొన్నారు. విద్యార్థి సంఘం ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి, డాక్టర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించేలా అందరం కలిసి కృషి చేద్దామని ఆంధ్ర విద్యార్థి సంఘం పేర్కొంది

## దెందులూరు మన్నా చర్చిలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



**దెందులూరు.డిసెంబరు 6 నవభూమి** దెందులూరు గ్రామంలోని ప్రసిద్ధి చెందిన మన్నా చర్చ్ లో సెమీ క్రిస్మస్ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.దెందులూరు మన్నా చర్చ్ పాస్టర్ కె బెంజ్ మెన్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా పాస్టర్ కే బెంజెమాన్. పాస్టర్ జాన్ వెస్లీ. రత్నకుమారి పాస్టర్ వి రాకేష్ పాస్టర్ ఎలీషా తదితరులు సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని దేవుని యొక్క వాక్యమును బైబిల్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు.దెందులూరు గ్రామస్తులు.సంఘస్తులు పాల్గొన్నారు

## వాలీబాల్ పోటీల్లో గోపన్న పాలెం వ్యాయామ కళాశాల విద్యార్థులు ద్వితీయ స్థానం సాధించారు

**దెందులూరు డిసెంబర్ 6 నవభూమి** ఏలూరు జిల్లా ఏలూరులోని సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాల నందు జరిగిన ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఉమెన్స్ బాస్కెట్బాల్ పోటీలు నందు దెందులూరు మండలం గోపన్న పాలెం శ్రీ సీతారామ ప్రభుత్వ వ్యాయామ విద్య కళాశాల కు చెందిన విద్యార్థినిలు వాలీబాల్ పోటీల్లో ద్వితీయ స్థానం సాధించడం జరిగిందని శ్రీ సీతారామ ప్రభుత్వ వ్యాయామ విద్యా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నతనియల్ అన్నారు ఈ సందర్భంగా కళాశాలలో ఈరోజు జరిగిన కార్యక్రమంలో వారి అందరిని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ నతానియల్ మరియు లెక్చరర్స్ డాక్టర్ దిలీప్ కుమార్ .సొంగ డాక్టర్ రత్నబాబు మరియు ఆఫీస్ సిబ్బంది విద్యార్థులను అభినందించడం జరిగినది










### అర్బన్ నియోజకవర్గంలో

# జోరందుకున్న సభ్యత్వాల నమోదు

- ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో శాశ్వత సభ్యత్వ నమోదు తీసుకున్న నాయకులు
- సభ్యత్వం తీసుకున్న వారిలో స్వప్న, నిట్టూరి శివాజీ, సుబ్బన్న
- 2వ డివిజన్‌లో సభ్యత్వాల నమోదు కోసం 50వేలు ఇచ్చిన నిట్టూరి శివాజీ

**అనంత పురం డిసెంబర్ 06 నవభూమి** అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో సభ్యత్వాలను నమోదు జోరందుకుంది. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశాలతో అన్ని డివిజన్లలో నాయకులంతా సభ్యత్వాల నమోదులో నిమగ్నమయ్యారు. ఇందులో భాగంగా లక్ష రూపాయలతో ముగ్గురు కీలక నాయకులు శాశ్వత సభ్యత్వం తీసుకున్నారు. వీరిలో తెలుగు మహిళ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుల్జాపూర్ స్వప్న, రెండవ డివిజన్ కి చెందిన నిట్టూరు శివాజీ, అనంతపురం రూరల్ పంచాయతీకి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త సుబ్బయ్య ఎమ్మెల్యే దగ్గుపాటి సమక్షంలో శాశ్వత సభ్యత్వం తీసుకున్నారు. అలాగే రెండో డివిజన్ లో పలువురు పేదలకు సభ్యత్వం నమోదు కోసం నిట్టూరు శివాజీ 50 వేల రూపాయలు అందజేశారు. ఈ ముగ్గురు నాయకుల్ని ఎమ్మెల్యే అభినంచిందారు. ఈ సందర్భంగా శాశ్వత సభ్యత్వం తీసుకున్న నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో తాము మొదటి నుంచి పనిచేస్తున్నామన్నారు. ఈ పార్టీలో శాశ్వత సభ్యత్వం అన్నది గౌరవంగా భావిస్తున్నట్లు చెప్పారు. రాజకీయాల్లో ఉన్నంతకాలం తాము ఈ పార్టీలో ఉంటామని స్పష్టం చేశారు. మరోవైపు ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ అన్ని డివిజన్లలో సభ్యత్వ నమోదు మరింత చురుగ్గా చేయాలని సూచించారు. కీలక నాయకులు శాశ్వత



సభ్యత్వాల తీసుకోవాలన్నారు. టిడిపిలో సభ్యత్వ నమోదు చేసుకుంటే కలిగే ప్రయోజనాల గురించి అన్ని డివిజన్లలోనూ ప్రచారం చేయాలన్నారు. లక్ష సభ్యత్వాలు నమోదు లక్ష్యంగా ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకుడు గంగారామ్, పద్మశాలి ఫెడరేషన్ అండ్ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహ, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ పి.ఎల్. ఎన్ మూర్తి, నాయి బ్రాహ్మణ ఫెడరేషన్ డైరెక్టర్ కడియాల కొండన్న, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, మనోహర్, శ్రీ వర్ధన్, మెంబర్షిప్ కోఆర్డినేటర్ విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

### నేటి యువత ముందుకు వచ్చి రక్తదానం చేయాలి..

# ప్రాణదాతలు కావాలి

- హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ రామ్మూర్తినగర్ శాఖ బ్రాంచ్ క్లస్టర్ హెడ్ శ్రీనివాసరావు గుప్తా
- రక్తదానం చేసిన దాతలకు రెడ్ క్రాస్ పత్రాన్ని అందజేసిన శ్రీనివాసరావు గుప్తా
- హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్‌లో మెగా రక్తదాన శిబిరం
- ఒకరిరక్తదానం మరొకరికి ప్రాణదానంతో సమానం

**నెల్లూరు,డిసెంబర్ 6,(నవభూమి)::** నేటి సమాజంలో ఎంతోమంది రోడ్డు ప్రమాదాలకు గురై, గర్భవతులు డెలివరీ సమయంలో రక్తం లేక అనేక మంది ఇబ్బంది పడుతున్నారని.. అటువంటి వారి ప్రాణాలు కాపాడుకోవడానికి నేటి యువత ముందుకు వచ్చి రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని హెచ్ డి ఎఫ్ బ్యాంక్ రామ్మూర్తి నగర్ శాఖ క్లస్టర్ హెడ్ శ్రీనివాసరావు గుప్తా పిలుపునిచ్చారు.హెచ్ డి ఎఫ్ బ్యాంక్ రామ్మూర్తి నగర్ శాఖ సిబ్బంది ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే మెగా రక్తదాన శిబిరంలో భాగంగా 16వ సారీ హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ సిబ్బంది పాల్గొని.. రక్తదానం చేశారు.రక్తదానం చేసిన రక్తదాతలకు రెడ్ క్రాస్ ప్రశంస పత్రాన్ని హెచ్ డి ఎఫ్ బ్యాంక్ రామ్మూర్తి నగర్ శాఖ క్లస్టర్ హెడ్ శ్రీనివాసరావు గుప్తా అందజేశారు.హెచ్ డి ఎఫ్ బ్యాంక్ రామ్మూర్తి నగర్ శాఖలో మెగా రక్తదానం శిబిరాన్ని ఏర్పాటు చేసిన హెచ్ డి ఎఫ్ బ్యాంక్ రామ్మూర్తి నగర్ శాఖ క్లస్టర్ హెడ్ శ్రీనివాసరావు గుప్తాకు రెడ్ క్రాస్ సిబ్బంది శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా హెచ్ డి ఎఫ్ బ్యాంక్ రామ్మూర్తి నగర్ శాఖ క్లస్టర్ హెడ్ శ్రీనివాసరావు గుప్తా మాట్లాడుతూ కార్పొరేట్ హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని.. హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ రామ్మూర్తి నగర్ శాఖలో గత 15 సంవత్సరాల నుంచి మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తామని.. అందులో భాగంగా 16వ సారీ మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించామన్నారు.ఈ మెగా రక్తదానం శిబిరంలో హెచ్‌డిఎఫ్ సి












బ్యాంక్ సిబ్బంది సుమారు 100మంది పాల్గొని.. రక్తదానం చేశారన్నారు.రక్తదానం చేసిన ప్రతి రక్తదాతకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హెచ్ డీఎఫ్ సి బ్యాంక్ రామ్మూర్తి నగర్ శాఖ సిటీ హెడ్ ఎమ్ వీరభద్రరావు, మంజునాథ్,సంజీవరెడ్డి,బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు లేని అనాధ చిన్నారి పావనిని ఆదరించండి

## రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే పల్లె సింధురరెడ్డిని కోరిన అవ్వ రామక్క..



**అనంతపురం డిసెంబర్ 06 నవభూమి** తల్లి తండ్రి లేని దిక్కులేని అభాగ్యురాలిగా ఉన్న చిన్నారి పావని(5) ని ఆదరించాలని కొట్లపల్లికి చెందిన చిన్నారి అవ్వ రామక్క పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి విన్నవించారు. పుట్టపర్తి మండలంలోని కోట్లపల్లి పంచాయతీలో జరిగిన రెవిన్యూ సదస్సుకు హాజరైన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి తల్లి తండ్రి లేని ఓ చిన్నారితో ఉన్న వృద్ధురాలు కంట పడింది. ఆ వృద్ధురాలను ఎమ్మెల్యే దగ్గరికి పిలిపించుకొని వారిని ఆప్యాయంగా పలకరించారు. చిన్నారి అవ్వ రామక్కా తో జరిగిన విషాద గాథను అడిగి తెలుసుకున్నారు. కొట్ల పల్లికి చెందిన పావని తల్లి సునీత ను తండ్రి శంకర్ మూడు మాసాల క్రితం అత్యంత దారుణంగా కొట్టి చంపేశారని చిన్నారి అవ్వ వృద్ధురాలు రామక్క ఎమ్మెల్యే పల్లె సిందూర ,ఆర్డీఓ సువర్ణ, తహశీల్దార్ అనుపమ దృష్టికి తీసుకువచ్చారు. ఈ పాప తండ్రి శంకర ప్రస్తుతం జైల్లో ఉన్నారని పేర్కొన్నారు. ఈ విషయంపై చలించిపోయిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆ చిన్నారి పావనిని దగ్గరికి తీసుకొని కన్నీళ్లు కార్చారు. అక్కడే రోదిస్తున్న చిన్నారి అవ్వ రామక్క ను ఎమ్మెల్యే ఓదార్చారు. ఈ పాపకు దిక్కు ఎవరూ లేరని నా వయసు కూడా పైబడిందని ఇంకా ఎవరు చూసుకుంటారని ఆ వృద్ధురాలు కన్నీళ్ల పర్వతమయ్యారు. ఆ చిన్నారి పావనీకి తప్పకుండా ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా న్యాయం జరిగేలా చూస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే తో పాటు ఆర్డీవో తాహసిల్దార్ రెవిన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పివికెకె ఐటి పాలిటెక్నిక్ కళాశాల నుంచి 3 నమూనాలు స్టేట్ లెవల్‌కి ఎంపిక

**అనంతపురం డిసెంబర్ 06 నవభూమి** నగరం లోని ప్రభుత్వం పాలిటెక్నిక్ కళాశాలలో జరుగుతున్నా పాలిటెక్ పేస్ట్-2024 లో ఈ కార్యక్రమంలో 17 కళాశాలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు తమ నమూనాలను ప్రధార్శించారు. ఇందులో 100 నమూనాలు పాల్గొనడం జరిగింది పివికెకె ఐటి పాలిటెక్నిక్ కళాశాల విద్యారుల 12 నమూనాలు పాల్గొనడం జరిగింది. ఇందులో మూడు నమూనాలు స్టేట్ లెవల్ కి ఎంపిక అవ్వడం జరిగింది" 1.రీట్రోఫిటింగ్ పద్ధతులు దాని భద్రత, కార్యాచరణ లేదా పనితీరునుమెరుగుపరచడానికి ఇప్పటికే ఉన్న భవనాన్ని సవరించడం లేదా అప్గ్రేడ్ చేయడం 2. గ్రానైట్ దుమ్ము మరియు సిమెంట్ ఇటుక వ్యర్థాలను జోడించడం ద్వారా నల్ల పత్తి నేల యొక్క బలాన్ని మెరుగుపరచడం 3. వైర్లెస్ ఐ ఒ టి బోర్వెల్ రెస్క్యూ రోబోట్ సిస్టమ్. వైర్ లెస్ ఐ ఒ టి బోర్వెల్ ప్రమాదాలు సాధారణంగా బోర్ను తెరవకుండా తెరవడం వల్ల చిక్కుకుపోయిన పిల్లలను రక్షించడం. ఈ సందర్భంగా శ్రీ బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డా పల్లె వెంకట కృష్ణ క్రిషోర్ మాటలాడుతూ భవిష్యత్తు లో మా విద్యార్తులు ఉన్నత స్థాయి కి చేరుకోవాలి అని విద్యార్థిలకు సూచనలు ఇచ్చారు. అలాగే పివికెకె ఐటి పాలిటెక్నిక్ కళాశాల పిన్సిపాల్ డాఎం జి.యన్.యస్ వైభవ్ మాట్లాడుతూ సెలెక్ట్ అయిన విద్యార్థిని, విద్యార్థులకు అబినందనలు తెలిపారు .



# ఆశ్రమ హాస్పిటల్‌లో హెల్త్ కేర్ నిపుణుల కొరకు శిక్షణ తరగతులు




**దెందులూరు డిసెంబర్ 6 నవభూమి** దెందులూరు నియోజకవర్గం లోని పాలగుడం పరిధిలో ఉన్న శ్రీ అల్లూరి సీతారామరాజు మెడికల్ కాలేజీ ఆశ్రమ ఆస్పత్రి లో హెల్త్ కేర్ నిపుణుల కొరకు శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామని ఆశ్రమం మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కె శాంతారావు. ఆశ్రమం మెడికల్ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వేణుగోపాలరాజు. ఆశ్రమం గ్రూప్ ఆఫ్ చీఫ్ అకాడమిక్ ఆఫీసర్ ఎస్ రాజ రాజన్. లు తెలిపారు హెచ్ ఐ సీ సీ రవి చిత్ర. తెలిపారు. ఈ శిక్షణ తరగతులలో వారు మాట్లాడుతూ వివిధ రకాల పద్ధతుల్లో రోగులకు ఇంజక్షన్ చేయడం రోగుల భద్రత. రోగులకు అందించే సేవలు వచ్చే చిన్న చిన్న ఇబ్బందులు రోగులకు నూరు శాతం నాణ్యమైన మంచి వైద్యం అందించడం అనే తదితర విషయాలపై శిక్షణ తరగతులు నిర్వహించారు

# 15న మాల మహాగర్జనకు విజయవంతం చేయండి పోస్టల్ విడుదల: కామరాజుపేట మాల నాయకులు



**ఉప్పలగుప్తం (నవభూమి)** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం కామరాజుపేట డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి కార్యక్రమంలో భాగంగా కామరాజ్ పేట గ్రామ పెద్దలు నామాడి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో అంబేద్కర్ కి పూలమా లేసి నివాళులర్పించారు అనంతరం ఈనెల 15న మాలల సింహ గర్జన పోస్టర్ విడుదల చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ తాళ్ళ లలిత రవి, ఉపాధ్యాయురాలు జొన్నాడ గౌరీ, సెక్రెటరీ అయితే బత్తుల బాబులు, ధోనిపాటి శ్రీనివాసరావు, జెనిపల్ల నరసింహమూర్తి, పేయ్యిల నాగేంద్ర, తాళ్ల బాబ్జి, పి రాముడు, నామాడి శివమణి, ఎ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

# గూడూరి ఎరిక్షన్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జిబిఆర్

**పుల్లలచెరువు-నవభూమి:** మండలంలో ఆర్యవైశ్య విభాగ సభ్యులు గజ్వల్లి భాస్కరరావు. యర్ర గొండపాలెం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త గూడూరి ఎరి క్షన్ బాబు జన్మ దినోత్సవం జరుపుకునుచ్చున్న సందర్భంగా పార్టీ కార్యాలయంలో జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన్నారు. తనతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.



# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు నివాళులర్పించిన జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ



**అనంతపురం డిసెంబర్ 06 నవభూమి** నగరంలోని జిల్లా ప్రజా పరిషత్ లో కార్యాలయ సిబ్బందితో ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశానికి ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ హాజరయ్యారు. మొదటగా డా. బాబా సాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పుష్ప నివాళులు అర్పించారు, అనంతరం చైర్ పర్సన్ సిబ్బందితో మాట్లాడుతూ మొదటగా జిల్లా పరిషత్ కార్యాలయానికి సాధారణ బదిలీలలో వచ్చిన సిబ్బందితో పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం ఉద్యోగులను ఉద్దేశించి ప్రతి ఒక్కరు భాద్యతతో పనిచేయాలని, పని వేళల్లో కార్యాలయం బయట తిరగకూడదని, పనిలో అలసత్వం వహిస్తే వారిపై చర్యలు తప్పవని తెలియజేసారు. కార్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఉద్యోగి భాద్యత అని, నెలలో ఒక రోజును శ్రమదానం చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని ముఖ్య కార్య నిర్వహణ అధికారి కి సూచించారు, అనంతరం సిబ్బందితో వారి సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకుంటామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ ఇంచార్జ్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వెంకట సుబ్బయ్య కార్యాలయ పరిపాలనాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఇంజనీర్ రంగారావు మృతి



**దెందులూరు.నవంబరు 6 నవభూమి** రిటైర్డ్ ఇంజనీర్ ఏలూరు విజన్ లైన్స్ క్లబ్ నెంబర్ టి రంగారావు శుక్రవారం హైదరాబాదులో మృతి చెందారు. దెందులూరు ఎంపీడీవో కార్యాలయంలోను. జిల్లా పరిషత్ లో పనిచేసిన ఆయన ఉద్యోగ విరమణ అనంతరం ఏలూరు విజన్ లైన్స్ క్లబ్ నెంబర్గా చేరి తనవంతు సేవలందిస్తున్నారు.రంగారావు మృతికి విజన్ లైయన్స్ క్లబ్ నివాళులు రంగారావు ఆకస్మిక మరణం తమను కలిచివేసిందనిఏలూరు విజన్ లైన్స్ క్లబ్ డైరెక్టర్ చుక్కా అవినాష్ రాజు.సీనియర్ నాయకులు బివి రమణమూర్తి. ఏలూరు విజన్ లైన్స్ క్లబ్ అధ్యక్షులు జరజాపు రంగారావు . దెందులూరు ఎంపీడీవో కార్యాలయం ఏవో భీమరాజు హరీష్ వెంకటాద్రి తో పాటు పలువురు.వారి కుటుంబానికి సంతాపం తెలియజేశారు.

# గ్రామ అభివృద్ధి కృషి

**ఉప్పలగుప్తం ( నవభూమి)** సన్న వెళ గ్రామ అభివృద్ది లో భాగంగా తులసమ్మ వీధిలో సి సి రోడ్డు వేయిస్తున్న గ్రామ సర్పంచ్ శ్రీ చిక్కం పెద బాబు , పంచాయతీ రాజ్ జేఈ రాజు , కాంట్రాక్టర్ శ్రీను ఇంజనీరింగ్ అసిస్టెంట్ శివ అక్కల రామా నాయుడు గ్రామ పెద్దలు .



## 68వ అంబేద్కర్ వర్ధంతి నేతలు నివాళి



**ఉప్పలగుప్తం (నవభూమి)** ఉప్పలగుప్తం మండలం ఎమ్మార్వో ఆఫీస్ పక్కన ఉన్న 68వ అంబేద్కర్ విగ్రహానికి వివిధ రాజకీయ ఉద్యోగ నాయకులు శుక్రవారం నివాళులర్పించారు కొందరు మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగాన్ని ముందుకు తీసుకెళ్లాలని బడుగు బలహీన వర్గాలకు ఉద్యోగ రాజకీయ కల్పించిన హక్కులను కల్పించిన అంబేద్కర్ అని కొనియాడారు ఈ కార్యక్రమంలో పేయ్యల దుర్గారావు, చిక్కం పెద్దబ్బులు,యళ్ల లక్ష్మీనారాయణ, గ్రామ సర్పంచ్ కడిమి చిన్న వరాజు, రవణం మధు, కుంచె బాబులు, మధుర ప్రతాప్ , వంగలపూడి నరసింహమూర్తి, గాలి దేవర సురేష్ ,కొంకి వెంకట బాబ్జి, ధోనిపాటి అశోక చక్రవర్తి, ధోనిపాటి సత్యనారాయణ ఉప్పలగుప్తం మండలం గోపవరం ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా గోపవరం గ్రామ సర్పంచ్ కుంచే బుల్లియ్య పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## వీఎస్ కిచెన్ రెస్టారెంట్‌ను ప్రారంభించిన రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి



**నెల్లూరు,డిసెంబర్ 6,(నవభూమి)::** నెల్లూరు నగరంలోని ఐటిడిఏ కార్యాలయం ఎదురుగా నూతన వీఎస్ కిచెన్ రెస్టారెంట్ ప్రారంభానికి ముఖ్య అతిథులుగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, పలువురు ప్రముఖులు పాల్గొని.. వీఎస్ కిచెన్ రెస్టారెంట్ అధినేతలు విజయ్ కుమార్,శ్రీధర్ రెడ్డి బంధుమిత్రులతో కలిసి వీఎస్ కిచెన్ రెస్టారెంట్ ను అట్టహాసంగా ప్రారంభించారు.వీఎస్ కిచెన్ రెస్టారెంట్ ప్రారంభానికి విచ్చేసిన ముఖ్య అతిథులకు వీఎస్ కిచెన్ రెస్టారెంట్ అధినేతలు శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ నెల్లూరు నగర ప్రజలకు నోరు ఊరించే రుచికరమైన వీఎస్ కిచెన్ రెస్టారెంట్ ను ఏర్పాటు చేసిన నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు.నెల్లూరు నగరం ఆహారానికి ప్రసిద్ధి చెందిందని,ప్రతి ఒక్కరు ఈ రెస్టారెంట్ ను ఆదరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు దాట్ల చక్రవర్ధన్ రెడ్డి,మదన్ కుమార్ రెడ్డి, కార్పొరేటర్ చేజర్ల మహేష్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలకు పోస్ట్ ఆఫీస్‌లో అకౌంటు తప్పనిసరి కాదు.. ప్రజలందరూ తెలుసుకోవాలి

### బిజెపి నెల్లూరు జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్



**నెల్లూరు,డిసెంబర్ 6,(నవభూమి)::** ప్రజలు అవగాహన లోపంతో పోస్ట్ ఆఫీస్ ల వద్ద భారీగా క్యూలైన్లో నిలబడి,కొత్త అకౌంట్ ఓపెన్ చేస్తేనే, ప్రభుత్వ సంక్షేమ పథకాల డబ్బులు పడతాయని ప్రజలు అపోహలో ఉన్నారని.. ప్రభుత్వ పథకాలకు పోస్ట్ ఆఫీస్ లో అకౌంట్ తప్పనిసరి కాదని.. ఈ విషయాన్ని ప్రజలందరూ తెలుసుకోవాలని భారతీయ జనతా పార్టీ నెల్లూరు జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్ ఒక ప్రకటనలో తెలియజేశారు.ఏ బ్యాంకులోనైనా అకౌంట్ ఉండవచ్చుని,ఆధార్ కి లింక్ చేసిన బ్యాంక్ అకౌంట్లో ప్రభుత్వ సంక్షేమ పథకాల డబ్బులు పడతాయని,ఒకవేళ బ్యాంక్ అకౌంట్ కి ఎన్పీసీఐ ( ఎన్ పిసీఐ) లింకు కానీ వాళ్ళు ఎంపీసీఐ వెబ్సైట్లో లింక్ చేసుకోవచ్చుని లేకపోతే,బ్యాంక్ కి వెళ్లి ఎన్ పి సి ఐ లింక్ చేసుకోవాలని ఆయన ప్రజలను కోరారు.

# ఇది రైతు సంక్షేమ ప్రభుత్వం

- రైతుల్లేకుండా తూతూ మంత్రంగా ఇరిగేషన్ పరికరాలు పంపిణీ చేయడం సరైన పద్ధతి కాదు
- ఏపీఎంఐపి పిడి పై మంత్రి సబితా, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆగ్రహం
- 2758 మంది రైతులకు డ్రిప్ ,ఇరిగేషన్ పరికరాలను పంపిణీ చేసిన
- మంత్రి సవితా, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి






**అనంతపురం బ్యూరో డిసెంబర్ 06 నవభూమి** చిన్న సన్న కారు రైతులకు 90 శాతం ప్రభుత్వ రాయితీతో అందిస్తోందని ఇది రైతు సంక్షేమ ప్రభుత్వమని రాష్ట్ర బీసీ జౌళి శాఖ మంత్రి సవిత పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. సత్య సాయి జిల్లాలోని కొత్తచెరువు మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణంలో సుమారు 27 58 రైతులకు 30 20 హెక్టార్లకు అవసరమయ్యే డ్రిప్పు స్పీకర్లను శుక్రవారం మంత్రి సవిత ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత ,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, రైతుల సంక్షేమం కోసం పాటుపడుతున్న కూటమి ప్రభుత్వం ఇది మంచి ప్రభుత్వమని కొనియాడారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో రైతులకు ప్రభుత్వం రాయితీతో ఎలాంటి వ్యవసాయ పరికరాలు అందించలేదని గుర్తు చేశారు. వైసీపీ ది రైతు బక్షక ప్రభుత్వమని టిడిపి ది రైతు సంక్షేమ ప్రభుత్వమని అభివర్ణించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఐదు మాసాల్లోనే 90 శాతం సబ్సిడీతో రైతులకు డ్రిప్పు పరికరాలను అందించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఐదు ఎకరాలు ఉన్న రైతులకు 50 శాతం సబ్సిడీతో స్ప్రింకర్లను అందిస్తున్నట్లు వెల్లడించారు. రాయలసీమలో రైతాంగాన్ని ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృఢ నిశ్చయంతో ఉన్నారని పేర్కొన్నారు .రైతులకు వ్యవసాయ పరికరాలు ప్రభుత్వ సబ్సిడీతో అందించేందుకు ఒక రైతుకు ఐదు ఎకరాల వరకు ఉన్న కనీసం నిబంధనలను 10 ఎకరాల వరకు పెంచేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అతి త్వరలో ఒక మంచి నిర్ణయాన్ని తీసుకుంటారని తెలిపారు. ఈ పరికరాలు కావలసిన రైతులు రైతు సేవా కేంద్రాల ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుంటే నెల రోజుల్లోపు సంబంధించిన కంపెనీ ద్వారా రైతు ఇంటి వద్దకు ఈ పరికరాలను పంపిణీ చేస్తామని తెలిపారు. సత్యసాయి జిల్లాలో 30 లక్షల హెక్టార్ల కాను 3885.75 హెక్టార్ల విస్తీర్ణంలో 3504 మంది రైతులకు సూక్ష్మ సేద్య పరికరాలు మంజూరు చేసినట్లు తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గంలో 517 హెక్టార్లకు కాను 525 మంది రైతులకు వ్యవసాయ పరికరాలను మంజూరు చేసినట్లు తెలిపారు. సత్యసాయి జిల్లా వ్యాప్తంగా 30 వాహనాల్లో సుమారు రూ.1కోటి 14 లక్షల 92 వేల 049 రూపాయల చొప్పున ప్రభుత్వ రాయితీతో మంజూరు చేసిన వ్యవసాయ పరికరాలను అందించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు ఏపీఎంఐపి పిడి సుదర్శన్ ఏవో నటరాజ్ ఏపీఎంఐపి శాఖఇంజనీర్లు ,టీడీపీ కన్వీనర్లు రామకృష్ణ శ్రీనివాసులు, సాలెక్క శ్రీనివాసులు ,టీడీపీ కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.ఏపీఎంఐపి పిడి పై మంత్రి సవిత ఆగ్రహం..సత్యసాయి జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ రాయితీతో డ్రిప్పు స్ప్రింకర్లను పంపిణీ చేస్తున్న కార్యక్రమం లో ఏపీ ఎంఐపి పిడి సుదర్శన్ పై మంత్రి సవితమ్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్తచెరువు మార్కెట్ యార్డ్ లో డ్రిప్పు , ఇరిగేషన్ పరికరాల పంపిణీ సందర్భంగా ఏర్పాట్లపై మంత్రి అసంతృప్తిని వ్యక్తం చేస్తూ తీవ్రంగా మండిపడ్డారు. ప్రభుత్వం రైతులకు పెద్ద ఎత్తున డ్రిప్పు స్ప్రింకర్లను పంపిణీ చేస్తున్న విషయాన్ని కనీసం రైతులకు తెలియజేయడంలో అధికారులు తీవ్రంగా విఫలమయ్యారని మండిపడ్డారు. ఇలాంటి పెద్ద ఎత్తున చేపట్టే కార్యక్రమాలకు రైస్ రైతులను తీసుకొచ్చి వారికి ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ పాటు ఇరిగేషన్ పరికరాలను ఎలా సద్వినియోగం చేసుకోవాలి అనే విధంగా వారికి చైతన్య ం తీసుకొచ్చి ఇది మంచి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతులకు చేస్తున్న మేలు గురించి తెలియజేయకుండా ఇలా తూతూ మంత్రంగా కార్యక్రమాలు చేయడం పై అధికారులను మందలించారు. భవిష్యత్తులో ఇలాంటి పునరావృతమైతే చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు.

### పశువులు రోడ్లపై కనిపిస్తే..పశువుల

# యాజమాన్యాలపై కఠిన చర్యలు తప్పవు

- నగరపాలక సంస్థ వెటర్నరీ వైద్య అధికారి డాక్టర్ మదన్ మోహన్

**నెల్లూరు,డిసెంబర్ 6,(నవభూమి)::** నెల్లూరు నగరంలో ప్రధాన రోడ్లమీద వాహనదారులకు అడ్డంగా పశువులు కనిపిస్తే.. పశువుల యజమానులు బాధ్యత వహించకపోతే కఠిన చర్యలు తప్పవని,వాటిని తప్పనిసరిగా గోశాలకు తరలిస్తామని నగరపాలక సంస్థ వెటర్నరీ వైద్య అధికారి డాక్టర్ మదన్ మోహన్ హెచ్చరించారు. నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ ఆదేశాల మేరకు పశువులను గోశాలకు తరలించే స్పెషల్ డ్రైవ్ లో భాగంగా స్థానిక వి.అర్.సి సెంటర్, ఆర్.టి.సి బస్టాండ్,పొదలకూరు రోడ్డు, ప్రాంతాల్లో సంచరిస్తున్న 6 పశువులను కల్లూరుపల్లి గోశాలకు శుక్రవారం తరలించారు.ఈ సందర్భంగా డాక్టర్ మదన్ మోహన్ మాట్లాడుతూ వాహన ప్రమాదాలకు కారణమవుతున్న రోడ్లపై సంచరించే పశువులను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.పశువులను గోశాలకు తరలించి వాటి సంరక్షణ బాధ్యతలను నగరపాలక సంస్థ ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తుందని తెలిపారు.పశువులను యజమానులు వాళ్ల ప్రాంగణాలలోనే ఉంచుకోవాలని,రోడ్లపై వదిలితే తప్పనిసరిగా వాటిని గోశాలకు తరలిస్తామని హెచ్చరించారు.అనంతరం పందుల పెంపకం దారులకు నోటీసులు అందజేసి,జనావాసాల మధ్య పందులను వదలకూడదని తెలియజేశారు. నిబంధలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పి.ఆర్.ఓ.

నెల్లూరు నగర పాలక సంస్థ.



## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన పోరాటాలు.. నేటికీ అనేక మంది జీవితాల్లో వెలుగు

### నెల్లూరు నగర మేయర్ స్రవంతిజయవర్ధన్

### డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన మేయర్ స్రవంతిజయవర్ధన్



**నెల్లూరు,డిసెంబర్ 6,(నవభూమి)::**అణగారిన వర్గాల కోసం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చేసిన పోరాటాల జ్యోతి నేటికీ అనేక మంది జీవితాలలో వెలుగులు నింపారని మేయర్ స్రవంతిజయవర్ధన్ పేర్కొన్నారు.డాక్టర్ బాబాసాహెబ్ అంబెద్కర్ వర్ధంతి సందర్భంగా నెల్లూరు నగరంలోని వి.ర్.సి సెంటర్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నగర మేయర్ స్రవంతి జయవర్ధన్ పూలమాల వేసి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా మేయర్ స్రవంతిజయవర్ధన్ మాట్లాడూతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబెద్కర్ కేవలం అణగారిన వర్గాల కోసం మాత్రమే కాదు మహిళలకు సమాన ఆస్తిహక్కు,మహిళలకు మెటర్నిటీ లీవ్స్ ఉండాలి అని ఒక దూర ద్రుష్టి కలిగిన దార్శనికులు డాక్టర్ బాబాసాహెబ్ అంబెద్కర్ ఆశయ సాధనకోసం శక్తీ వంచన లేకుండా పోరాటం చేస్తాము అని చేశారు. బిఆర్ అంబేద్కర్ అడుగుజాడలని ఆదర్శంగా తీసుకోని.. వారి ఆశయ సాధన కోసం కృషి చేయాల్సిన అవసరం నేటి యువతపై ఉంది అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు,షఫీ, సిరాజ్,అరుణ్,తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి వద్ద రోడ్డు ప్రమాదం ..ఒకరికి గాయాలు



**మేదరమెట్ల, డిసెంబర్ 6 (నవభూమి)** కొరిశపాడు గుడిపాడు జాతీయ రహదారి వద్ద శుక్రవారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఒంగోలు నుండి యానం వైపు వెళుతున్న కారు జాతీయ రహదారి వద్దకు వచ్చేసరికి డ్రైవర్ రోడ్డు మధ్యలో ఉన్న సిమెంట్ దిమ్మెలను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో కారులో డ్రైవర్ తో పాటు ముగ్గురు ఉండగా గుమ్మడి సుబ్బారావుకు గాయాలు అయ్యాయి. వీరు కాకినాడ జిల్లా యానం కు చెందిన వారిగా గుర్తించారు.సమాచారం అందుకున్న 108 సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని అతనిని అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. హైవే పోలీసులు ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా క్లియర్ చేశారు.

## 7న ప్రభుత్వ బడుల్లో 'చదువుల పండుగ'

**తిరుపతి– నవభూమి :** జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఏడో తేదీన 'చదువుల పండుగ' నిర్వహించనున్నారు. ఈ మెగా పేరెంట్స్ మీటింగ్‌కు రాష్ట్ర ప్రభుత్వం రూ.42.79 లక్షలు విడుదల చేసింది. మొత్తం 2,322 ప్రభుత్వ పాఠశాలల్లో 1.56 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. విద్యార్థుల సంఖ్యనుబట్టి ఆయా పాఠశాలలకు నిధులు కేటాయిస్తారు. 10 మందిలోపుంటే రూ. 1000, 101 నుంచి 200 మంది విద్యార్థులున్న పాఠశాలలకు రూ. 3 వేలు, 301 నుంచి 400 మంది ఉన్న పాఠశాలలకు రూ. 6వేలు ఇలా అత్యధికంగా 901 నుంచి 1000 మంది ఉన్న పాఠశాలలకు రూ. 11 వేల చొప్పున కేటాయించారు.

### బడుగు బలహీన వర్గాల

# ఆశాజ్యోతి అంబేద్కర్

- అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన జై భీమ్ ఎమ్మార్పీఎస్ నాయకులు
- జై భీమ్ ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ అధ్యక్షులు శావల బుజ్జి బాబు

**ఎమ్మిగనూరు, డిసెంబర్ 06(నవభూమి ):** జై భీమ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కిం జానయ్య మాదిగ ఆదేశాల మేరకు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా పట్టణం నందు తహసిల్దార్ కార్యాలయం నుంచి జై భీమ్ ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ నాయకులు,మండల నాయకులు, నందవరం మండల నాయకులు,మరియు సంఘ కార్యకర్తలు ఊరేగింపుగా వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మిగనూరు నియోజకవర్గ అధ్యక్షులు శావల బుజ్జిబాబు మాదిగ,నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు పెద్ద ముష్టి అబ్రహం,ప్రధాన కార్యదర్శి సత్యానందం,నియోజకవర్గ ఇన్చార్జి సురేష్ సుమాల లు మాట్లాడుతూ మన భారతదేశ దిశ నిర్దేశకుడు,రాజ్యాంగ రూపకర్త ,బహుజనల ఆశాజ్యోతి అయినటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి జరుపుకోవడం మనకెంతో గౌరవమని తెలిపారు.అదేవిధంగా భారతదేశంలో నివసిస్తున్న ప్రతి ఒక్కరు,ఈరోజు అనుభవిస్తున్న జీవితము ఆనాడు మన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పెట్టిన బిక్షే. ప్రస్తుతము రాజకీయ రంగంలో ఉన్నటువంటి నాయకులు,రాజ్యాంగానికి తూట్లు పొడిచేటువంటి కార్యక్రమాలు చేస్తూ, ప్రపంచ మేధావి అయినటువంటి అంబేద్కర్ ని కొద్దిమంది ప్రజలకే చెందిన వాడిగా చేస్తూ, ప్రజలను మతోన్మాద చీకటిలో ఉంచుతూ,ప్రజల మధ్య కుల మత విద్వేషాలు రెచ్చగొడుతూ వారు రాజకీయంగా లబ్ధి పొందుతున్నారే తప్ప ప్రస్తుతం సమాజంలో పెట్రేగుతున్న మూఢనమ్మకాలు,అసాంఘిక కార్యకలాపాలు,అచైతన్యంగా పడి ఉన్న యువకులను చైతన్య పరిచే కార్యక్రమాలు గాని,అభివృద్ధి పరిచే పనులు గాని చేయడం లేదు. అందుకొరకే అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ప్రతి ఒక్క బహుజనులకు సూచనలు ఏమనగా ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని ,ప్రస్తుత పరిస్థితులను అవగాహన చేసుకుంటూ,సమాజంలో దిద్దుబాటు కార్యక్రమాలను చేయాలని హితవు పలకడం జరిగింది.ఈ కార్యక్రమంలో జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆదోని డివిజన్ ఎమ్మెస్ ఎఫ్ నాయకులు సంధ్యపోగు ఎర్రన్న మాదిగ,ఎమ్మిగనూరు మండల జై భీమ్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు



ఆదాము, మండల ప్రధాన కార్యదర్శి నాయికంటి నాగరాజు, నందవరం మండల ఇన్చార్జి చింపిరి చిన్న పోతప్ప మాదిగ,మండల ప్రధాన కార్యదర్శి శవాల శాంతి రాజు,మండల కన్వీనర్ పరంపోగు సురేష్,మండల నాయకులు పరంపోగు వరాలు,గందాలము బాబు, గంధాలం ఆదాము,గందాలం జయరాజు,జై భీమ్ ఎమ్మార్పీఎస్ పూలచింత గ్రామ అధ్యక్షుడు భాస్కర్, పూలచింత గ్రామ నాయకుడు జార్జి,గార్లదిన్నె నాయకులు సుధాకర్ మాదిగ,దావీదు మాదిగలు తదితరులు పాల్గొన్నారు.

### డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా

# వైసీపీ పని చేస్తుంది

- వైసిపి నెల్లూరు నగర నియోజకవర్గం ఇంచార్జ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి
- అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి

**నెల్లూరు,డిసెంబర్ 6,(నవభూమి)::** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా బడుగు బలహీన వర్గాల ప్రజలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాజ్యాధికారం కల్పించారని,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను అనుకూలంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గం ఇంచార్జ్, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గం నాయకులతో కలిసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పూలమాలలు వేసి ఘన నివాళు లు అర్పించారు.ఈ సందర్భంగా దేశానికి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చేసిన సేవలను వారు గుర్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్



అంబేద్కర్ భారతదేశానికి ఎంతో విలువైన రాజ్యాంగాన్ని అందించారన్నారు.బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన కృషి ఎనలేనిదని అని కొనియాడారు.ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ వర్గాల ప్రజలు సామాజికంగా,రాజకీయంగా,ఆర్థికంగా చైతన్యవంతులయ్యారంటే అది డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చూపించిన చొరవేనని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఖలీల్ అహ్మద్, మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు హంజా హుస్సేని, కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున,వైసిపి నాయకులు షేక్ యస్దాని,కరీముల్లా,అలీం, పెంచలయ్య,విద్యార్థి విభాగం నాయకులు శేష సాయి,తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా అవసరమైన రోడ్డు భద్రత చర్యలు సకాలంలో చేపట్టాలి



**నెల్లూరు,డిసెంబర్ 6,(నవభూమి)::** రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా అవసరమైన రోడ్డు భద్రత చర్యలు సకాలంలో చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఒ ఆనంద్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో రోడ్డు భద్రత కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు.తొలుత రోడ్డు ప్రమాదాల నివారణకు చేపడుతున్న కార్యక్రమాలను డిటిసి చందర్ వివరించారు. రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు తమ శాఖ ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమాలను అన్ని కళాశాలలు,హైస్కూల్ లలో చేపడుతున్నట్లు చందర్ చెప్పారు. గత సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తీసుకున్న పలు నిర్ణయాలను అమలు చేయగా,మరికొన్ని పెండింగ్‌లో వున్నట్లు డిటిసి తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు భద్రతా కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను తప్పకుండా అమలు చేసిన తరువాత యాక్షన్ టెకన్ రిపోర్టుతో మీటింగ్‌కు హాజరుకావాలని సంబంధిత అధికారులకు సూచించారు.నెల్లూరు నగరంలో సిగ్నల్ పాయింట్లను త్వరగా వినియోగంలోకి తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. గొలగమూడి జంక్షన్ వద్ద లైటింగ్ మరింత పెంచాలని సూచించారు. జాతీయ రహదారిపై పశువులు సంచరించకుండా చూడాలని, పశువులకు రేడియం స్టిక్కర్లను అతికించాలని డిపిఓ కు సూచించారు. జాతీయరహదారిపై ద్విచక్రవాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించేలా చర్యలు చేపట్టాలని,హైవే ఎంట్రన్స్,ఎగ్జిట్స్ పాయింట్ల వద్ద ముమ్మరంగా తనిఖీలు చేపట్టి వాహనదారులు హెల్మెట్లు ధరించేలా చూడాలన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపే వాహనదారులపై కఠినచర్యలు తీసుకోవాలన్నారు.నగరంలో ఎంపిక చేసిన ప్రదేశాల్లో సీసీ కెమెరాలను త్వరగా ఏర్పాటుచేసి పోలీసు,మున్సిపల్ అధికారులు పర్యవేక్షించాలన్నారు.ఈ-డార్ ఆన్‌లైన్ సిస్టంలో అన్నిశాఖల అధికారులు తప్పనిసరిగా డేటా ఎంట్రీ పూర్తిచేయాలని,అన్ని హాస్పిటల్స్‌లో ఇందులో నమోదయ్యేలా చూడాలని సూచించారు.ఈ డేటా ఆధారంగా ఏ ప్రదేశంలో ఎక్కడ ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయో తెలుసుకుని నివారణ చర్యలు చేపట్టాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలకు రెడ్ క్రాస్ సహకారంతో బ్రీత్ అనలైజర్ మిషన్లను అందించనున్నట్లు కలెక్టర్ చెప్పారు.నెల్లూరు,పొదలకూరు రోడ్డులో డివైడర్ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని సూచించారు.స్పీడ్ బ్రేకర్లకు పెయింటింగ్ వేయాలని సూచించారు.ప్రమాదం జరిగినప్పుడు క్షతగాత్రులను కాపాడిన వారికి గుడ్ సమ్మరిటన్ అవార్డులు అందించాలని, జనవరి 26 వేడుకల్లో వారిని సత్కరించేలా ప్రతిపాదించాలని సూచించారు.నగరంలో ప్రైవేటు వాహనాలు నిలుపుదల చేసేందుకు పార్కింగ్ ప్రదేశాలను త్వరగా ఎంపిక చేయాలని సూచించారు.ఈ సమావేశంలో డిటిసి చందర్, ఎన్‌హెచ్ డీజీఎం గోవర్ధన్,ఎన్ హెచ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎంకే చౌదరి, ఏఎస్పి శ్రీనివాస్ రెడ్డి,మున్సిపల్ అడిషనల్ కమిషనర్ ఓబులేసు నందన్,పంచాయతీ రాజ్ ఎస్ ఈ అశోక్ కుమార్,డిఎంఅండ్‌హెచ్‌వో పెంచలయ్య,ఆర్ అండ్ బి ఈఈ మురళీకృష్ణ, డిపివో శ్రీధర్‌రెడ్డి,డి సి హెచ్ ఎస్ రమేష్ నాథ్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## 782గ్రామాల్లో రెవిన్యూ సదస్సులు

**చిత్తూరు - నవభూమి :** ఈనెల 6వ తేది నుంచి జనవరి 8వ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా 782 రెవిన్యూ గ్రామాల్లో సదస్సులను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ కోరారు. బుధవారం జేసీ విద్యాధరితో కలిసి ఆర్డీవోలు, తహసీల్దార్లకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రెవిన్యూ సదస్సులపై కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ప్రతి గ్రామాన్ని సందర్శించి ఫ్రీహోల్డ్, సెక్షన్ 22ఏకు సంబంధించిన భూఆక్రమణ సమస్యలపై వినతులు స్వీకరించాలన్నారు.ఆ ఫిర్యాదులన్నింటినీ సంబంధిత పోర్టల్‌లోకి అప్‌లోడ్ చేయాలన్నారు.

# అంబేద్కర్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి





**బాపట్ల - నవభూమి :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె. వెంకటమురళి ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా జమ్ములపాలెం రోడ్డులోని ఆయన విగ్రహం వద్ద చిత్రపటానికి పూలదండలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎన్నో ఇబ్బందులు, సమస్యలు ఎదుర్కొన్నప్పటికీ ఆగిపోకుండా ధైర్య సాహసాలతో జీవితాన్ని కొనసాగించారన్నారు. కులవివక్షతపై ఆ రోజుల్లో అనేక పోరాటాలు సాగించారన్నారు. ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్లి బారిష్టర్ స్థాయికి ఎదిగారన్నారు. భారతదేశంలో జరిగిన స్వాతంత్ర ఉద్యమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రముఖ పాత్ర పోషించి అందరికీ ఆదర్శంగా నిలిచారన్నారు. భారతదేశంలో జరుగుతున్న సామాజిక రుగ్మతలపై పోరాటం చేసి వెనుకబడిన వర్గాల ప్రజలకు దారి చూపిన దార్శనికుడని ఆయన అన్నారు. భారతదేశంలో అన్ని మత గ్రంథాల కంటే భారత రాజ్యాంగం ఎంతో గొప్పదని ఆయన అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరు అనుసరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ భారతదేశంలో షెడ్యూల్ కులాల అభివృద్ధి కోసం అనేక సంస్కరణలు చేపట్టారని ఆయన అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశంలో జన్మించడం చాలా అదృష్టంగా భావిస్తున్నానని ఆయన అన్నారు. భారత రాజ్యాంగం తయారు చేయడానికి రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు పాటు కష్టపడి రాజ్యాంగాన్ని రచించారన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని ఆయన కోరారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేపట్టిన సంస్కరణలను రాబోయే తరాలు కూడా స్ఫూర్తిగా తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ బాపట్ల ప్రఖ ర్ జైన్ ,అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి గ్లోరియా, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజ దేబోరా, షెడ్యూల్ కులాల సంఘ నాయకులు పాల్గొన్నారు.

### భూ సమస్యలన్ని పరిష్కరించడానికే

# రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుంది



**బాపట్ల - నవభూమి :** భూ సమస్యలన్ని పరిష్కరించడానికే ప్రభుత్వం ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు.జిల్లా వ్యాప్తంగా చేపట్టిన మీ భూమి-మీ హక్కు రెవిన్యూ సదస్సులను చీరాల మండలం గవినివారిపాలెంలో జిల్లా కలెక్టర్ శుక్రవారం ప్రారంభించారు. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏర్పాటుచేసిన అంబేద్కర్ చిత్ర చిత్రపటానికి కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రెవెన్యూ సదస్సులపై ప్రజల కొరకు రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ నారా చంద్రబాబు నాయుడు పంపిన సందేశాన్ని మండల ప్రత్యేక అధికారి రామకృష్ణ చదివి వినిపించారు. అనంతరం ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. శతాబ్దం నాటి రెవెన్యూ రికార్డులను ఆయన పరిశీలించారు. రెవెన్యూ రికార్డులు కొన్ని పాతగిల్లడంతో జీతం తీసుకుంటున్నందుకైనా బాధ్యతతో పనిచేయండి అంటూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గవినివారిపాలెంలోని 25 వేల ఎకరాలకు సంబంధించిన రికార్డులు స్కాన్ చేసి ఆన్ లైన్ లో భద్రంగా ఉంచాలన్నారు. వెలకట్టలేని దస్త్రాలకు భద్రత ఉండాలని చెప్పారు. అనంతరం గ్రామంలో పర్యటించి పారిశుద్ధ్య కార్యక్రమాలు సరిగా లేకపోవడంతో సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజల భూ సమస్యలన్ని పరిష్కరించే బాధ్యత ప్రభుత్వ యంత్రాంగంపై ఉందని కలెక్టర్ చెప్పారు. వీఆర్వోలు బాధ్యత లేకుండా పనిచేయడంతోనే భూ సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయన్నారు. వీఆర్వోలు సక్రమంగా, క్రమశిక్షణతో పని చేస్తే ఎవరికి సమస్యలు ఉండవన్నారు. వీఆర్వోలు నిక్కచ్చిగా పనిచేస్తే భూముల వివరాలు ఎప్పటికప్పుడు రెవిన్యూ రికార్డులలో నమోదవుతాయన్నారు. మా సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం జవాబుదారీతనంతో పనిచేస్తుందన్నారు. భూ సమస్యలతో ప్రజలు బాధపడుతున్నట్టు గుర్తించిన ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సదస్సులకు శ్రీకారం చుట్టిందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సదస్సులో ప్రజల నుంచి వచ్చే ప్రతి అర్జీని ఆన్ లైన్ లో నమోదు చేస్తామన్నారు. వాటిని పరిష్కరించే బాధ్యత యంత్రాంగంపై ఉందని చెప్పారు. సమస్యల పరిష్కారం కొరకు కార్యాలయాలు, అధికారుల చుట్టూ తిరిగే పనికి రాష్ట్ర ప్రభుత్వం స్వస్తి పలికిందన్నారు. భూ కబ్జాలను పూర్తిగా అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టాన్ని రూపొందించిందన్నారు. ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు.రెవెన్యూ రికార్డులు కోట్ల రూపాయల కంటే ఎంతో విలువైనవని కలెక్టర్ చెప్పారు. వాటిని భద్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. గ్రామ రెవెన్యూ అధికారులంతా రెవెన్యూ సదస్సులకు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండాలని చెప్పారు. రీ సర్వే, అడంగల్లులో చేర్పులు మార్పులు, సర్వే నంబర్లు తప్పుగా వేయడం, ఆర్ఎస్ఆర్ రికార్డులు, భూమి కొనుగోలు, విక్రయాల తదుపరి పేర్ల మార్పిడి, ఆక్రమణలు, నిషేధిత భూముల జాబితా నుంచి తొలగించిన వాటి వివరాలు తెలుసుకోవడానికి రెవిన్యూ సదస్సులు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. రెవిన్యూ యంత్రాంగమంతా గ్రామ ప్రజల వద్దకే వస్తుందని, రికార్డులన్నీ అందుబాటులో ఉంచుతారని వివరించారు. ప్రజలు నేరుగా వచ్చి తమ వినతిపత్రాల ద్వారా రికార్డులలో పరిస్థితిని తెలుసుకోవచ్చన్నారు. సదస్సుల ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు.ప్రభుత్వం చేపట్టిన రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో చంద్రశేఖర్ తెలిపారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి దరఖాస్తుకు రెవెన్యూ సదస్సులలో పరిష్కారం దొరుకుతుందన్నారు. సాగునీరు అందకపోయినా, భూ ఆక్రమణలు జరుగుతున్న వాటిని పరిష్కరించడానికి రెవెన్యూ యంత్రాంగం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో చీరాల మండలం తహసిల్దార్ గోపికృష్ణ, రెవిన్యూ అధికారులు, సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# రెవెన్యూ సదస్సుల్లో పారెస్టు భూములకు పట్టాలు ఇవ్వాలి: సిపిఎం

### అధికారులు తప్పిదాలు గిరిజనుల పాలిట శాపాలు




**మాడుగుల డిసెంబర్ 6 నవభూమి:** మాడుగుల మండలంలో కామకోటం జాలంపల్లి రెవెన్యూ సదస్సుల్లో ఫారెస్ట్ భూములకు పట్టాలు ఇవ్వాలని గిరిజనులు ఎమ్మార్వో ని కోరగా ప్రభుత్వం చెప్పిన వెంటనే దరఖాస్తులు తీసుకుంటామని , రెవెన్యూ సదస్సులో తీసుకోమని చెప్పగా నిరసన తెలిపారు.మాడుగుల సిపిఎం మండల కార్యదర్శి ఇరట నరసింహమూర్తి , కె భవానీ శుక్రవారం మండలంలోని కామకోటం జాలంపల్లి రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తులు ఇవ్వగా రెవెన్యూ సిబ్బంది దరఖాస్తులు తీసుకోవటానికి నిరాకరించారు.గత అనేక సంవత్సరాలుగా రెవెన్యూ అధికారులు చుట్టు తిరుగుతూనె ఉన్నామని తెలిపారు.ఇప్పటికే పేదలు ఈ భూముల్లో జీడీ మామిడి తోటలు వేసుకొని ఉపాధి పొందుతున్నారని తెలిపారు. అయితే పట్టాలు సమస్య పరిష్కారం కాక పోవడంతో ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు స్కీములు అందడం లేదన్నారు.ఇది కేవలం రెవెన్యూ అధికారులు చేసిన తప్పిదాలనీ తెలిపారు.వెంటనే జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకోని వెంటనే పోడు ఫారెస్ట్ భూములకు పట్టాలు ఇవ్వాలని బంజరు భూములు డి పారం భూములకు సీలింగ్ భూములకు ప్రభుత్వం పట్టాలు మంజూరు చేయాలని కోరారు.

# అబివృద్ధికి అమడ దూరంలో మాడుగుల

### బడాబాబుల చేతుల్లో ప్రభుత్వ భూములు



**మాడుగుల డిసెంబర్ 6 నవ భూమి:**మండల కేంద్రం అబివృద్ధికి అమడ దూరంలో ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి.వెంకన్న పేర్కొన్నారు.శుక్రవారం ఆయన మాట్లాడుతూ పేరుకు నియోజకవర్గ కేంద్రం అయిన పాలకులు అబివృద్ధిలో తోక్కి పెట్టెసారని తెలిపారు.గతంలో కస్తూరిభ పాఠశాల మంజూరు అయితే స్తలం లేదని సాగరం గ్రామానికి పంపించేసారని తెలిపారు.మోడల్ స్కూల్ మంజూరు అయితే స్తలం లేదంటే వేరే ప్రాంతానికి వెళ్లి పోయిందని తెలిపారు.డిగ్రీ కాలేజికి నేటికీ సరియైన స్తలం కేటాయించలేక పోయారని తెలిపారు.ఇప్పుడు స్పోర్ట్స్ కాంప్లెక్స్ మంజూరు అయితే స్థలం కేటాయింపు చేయలేని పరిస్థితి లో ఉన్నారని తెలిపారు. దీనికి ప్రదానమైన కారణం మాడుగుల మండల కేంద్రంలోని ప్రభుత్వ, దేవదాయ, సీలింగ్, బినామీ భూములన్ని బడాబాబుల చేతుల్లో ఉండడమే కారణమన్నారు. ప్రభుత్వం నుండి వచ్చే అన్ని రకాల సౌకర్యాలు మాడుగుల కేంద్రానికి అవకాశాలు వచ్చినప్పటికీ సద్వినియోగం చేసుకోకపోవడంతో, యువతి యువకులకు ఉపాధి వ్యాపార సంస్థలు వెనుక బడిపోతున్నాయని తెలిపారు.మరోవైపు ఏ పార్టీ అదికారంలోకి వచ్చిన భూ అక్రమణ దార్లను ఏమైనా చేస్తే ఓటు బ్యాంకు పోతుందని మండల కేంద్రంలో ఓటర్లు ను వాడుకోని వదలి పెట్టెస్తున్నారని తెలిపారు. కనీషం మాడుగుల కేంద్రంలో రాత్రి పూటలా బస్సు నైట్ హాల్ట్ కూడా ఉండలేని పరిస్థితి లో నియోజకవర్గం కేంధ్రం ఉంది , అంటే ఎంత వెనుక బాటులో ఉందో అర్ధం చేసుకోవచ్చని తెలిపారు.గతంలో పాడేరు వెళ్ళే బస్సులు వయా మాడుగుల మీదుగా వెళ్ళేవని అవి కూడా వెళ్ళలెని పరిస్థితి ఉందన్నారు. ప్రభుత్వ దూర ద్రుష్టి తో అలోచించి బడాబాబుల నుండి భూములు తీసుకోవాలి లేదా అవసరమైతే కోనుగోలు చేసి అయిన స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం చేయాలని మాడుగుల మండల కేంద్రాన్ని అన్ని విదాలుగా అబివృద్ధి చేయాలని వెంకన్న డిమాండ్ చేసారు.

## సీఎం పర్యటన నిమిత్తం 550మంది

# పోలీసులతో పటిష్ట బందోబస్తు

- సమయపాలనతో సమర్ధవంతంగా బందోబస్తు విధులు నిర్వహించాలి
- విధులలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించబోము
- అప్రమత్తంగా వ్యవహరిస్తూ సంయమనంతో విధులు నిర్వహించాలి
- జిల్లా ఎస్పీ తుషార్ డూడి



**బాపట్ల–నవభూమి:** శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు బాపట్ల మున్సిపల్ ఉన్నత పాఠశాలకు మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కు విచ్చేయనున్న నేపథ్యంలో సుమారు 550 మంది పోలీసులతో పటిష్ట బందోబస్త్ ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. బందోబస్తు విధులకు హాజరైన పోలీస్ అధికారులు, సిబ్బందికి శుక్రవారం బాపట్ల పట్టణంలోని రైల్వే స్టేషన్ దగ్గర వున్న సూర్యకాళి ఫంక్షన్ హాల్ లో జిల్లా ఎస్పీ బ్రీఫింగ్ నిర్వహించి బందోబస్తు విధులపై దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఎస్పీ బందోబస్తును గూర్చి మాట్లాడుతూ బందోబస్తు విధులలో పాల్గొనే పోలీస్ అధికారులు, సిబ్బంది వారికి కేటాయించిన ప్రదేశాలలో అప్రమత్తంగా వ్యవహరిస్తూ సంయమనం పాటిస్తూ సమర్ధవంతంగా విధులు నిర్వహించాలన్నారు. సమయపాలన పాటిస్తూ నిర్దేశించిన సమయానికి విధులకు హాజరై ఉండాలన్నారు. హెలిప్యాడ్ నుండి సభా వేదిక ప్రాంతం వరకు ఉన్న పాయింట్లో విధులు నిర్వహించే పోలీస్ అధికారులు, సిబ్బంది కాన్వాయ్ వచ్చే సమయంలో ఎంతో అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. హెలిప్యాడ్, సభా వేదిక వద్ద, పాఠశాల తరగతి గదులు, విద్యార్థుల తల్లులకు రంగవల్లులు, తండ్రులకు టగ్గాఫ్ వార్ పోటీలు నిర్వహించే ప్రదేశాలలో, పార్కింగ్ ప్రదేశాలలో భద్రతాపరమైన అంశాలపై సంబంధిత అధికారులకు పలు సూచనలు తెలియజేశారు. రోప్ పార్టీ, రూఫ్ టాప్, ట్రాఫిక్ విధులు చాల కీలకమని ప్రతి క్షణం అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. బాపట్ల మున్సిపల్ ఉన్నత పాఠశాలలోకి వచ్చే వారిని ప్రవేశ మార్గాలలో క్షుణ్ణంగా తనిఖీ చేసి ప్రభుత్వం నుండి అనుమతి పొందిన పాస్ లు, ఆహ్వాన పత్రాలు వున్నవారిని మాత్రమే లోనికి అనుమతించాలని సూచించారు. కార్యక్రమానికి వచ్చే విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులకు, సాధారణ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించి ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చెయ్యాలని సూచించారు. బందోబస్తు విధులకు హాజరైన పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఏవైనా సమస్యలు, ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. విధులలో అలసత్వం వహిస్తే ఉపేక్షించబోమని శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు మొత్తం సుమారు 550 మంది పోలీస్ అధికారులు సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. వీరిలో 7 గురు డిఎస్పీ లు, 13 మంది సిఐ/ఆర్.ఐ లు, 46 మంది ఎస్.ఐ/ఆర్.ఎస్.ఐ లు వున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్, బాపట్ల, చీరాల, సీసీఎస్ డిఎస్పీ లు రామాంజనేయులు, మొయిన్, జగదీష్ నాయక్ లు, ఎస్.బి ఇన్స్పెక్టర్ నారాయణ, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# భూ సమస్యలు పరిష్కారమే లక్ష్యం

### భూ సమస్య పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

### భూ తగాదాలు కారణం.. గత ప్రభుత్వం చేసిన తప్పిదమే

### రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి

**ఎమ్మిగనూరు, డిసెంబర్ 06 (నవభూమి):**భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వరరెడ్డి పేర్కొన్నారు.ఈరోజు జరుగుతున్న భూ తగాదాలు కారణం గత వైసీపీ ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్ల ప్రజలు నరకయాతన పడ్డారని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర రెడ్డి అన్నారు. ఎమ్మిగనూరు మండలం గుడికల్లు గ్రామంలో రెవెన్యూ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బీవీ తోపాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని, రైతులు సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యలు పరిష్కారంకు ఈ రెవెన్యూ సదస్సులు పెట్టడం జరిగిందన్నారు. దీని ద్వారా భూ సమస్యలు పరిష్కారం సులభం అవుతాయన్నారు. దీన్ని ప్రజలు రైతులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు కూడా మంజూరు అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శేషఫణి, ఉన్నత మండల అధికారులు పాల్గొన్నారు.





# రాష్ట్ర వక్ఫ్ బోర్డు సభ్యునిగా ఎమ్మెల్యే నసీర్ నియామకం హర్షణీయం :

### టిడిపి కార్యదర్శి మహమ్మద్ ఖలీలుద్దీన్

**గుంటూరు, డిసెంబర్ 6 (నవ భూమి):** రాష్ట్ర వక్ఫ్ బోర్డు సభ్యునిగా ఎమ్మెల్యే మహమ్మద్ నసిర్ నియామకం హర్షణీయం అని రాష్ట్ర మైనార్టీ సెల్ తెలుగుదేశం పార్టీ కార్యదర్శి మహమ్మద్ ఖలీలుద్దీన్ అన్నారు. శనివారం సాయంత్రం స్టేడియంలోని ఎమ్మెల్యే నసీర్ కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి మహమ్మద్ ఖలీరుద్దీన్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ చెందిన మైనారిటీలు ముస్లిం మతపెద్దలు మొహమ్మద్ నసీర్ ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మొహమ్మద్ ఖలీలుద్దీన్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హాయంలో వక్ఫ్ బోర్డుకు చెందిన స్థలాలు అన్యాక్రాంతం అయిపోయాయని వాటి మీద గుర్తిస్తారించాల్సిన అవసరం ఉందని అన్నారు గుంటూరులోనే వక్ఫ్ బోర్డు కు చెందిన పలు స్థలాలు అన్యాక్రాంతం అయ్యాయని అన్నారు తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు మహమ్మద్ నసీర్ ఆధ్వర్యంలో అన్యాక్రాంతమైన వక్ఫ్ బోర్డు స్థలాలను తిరిగి స్వాధీనం చేసుకునే విధంగా ప్రయత్నించాలని అన్నారు రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ముస్లిం మైనార్టీలకు స్వర్ణ యుగం రానుందన్నారు ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ షేక్ బాషి ముస్లిం మత పెద్దలు షేక్ ఫారుఖ్ ఇర్షాద్ పాల్గొన్నారు



# మూడు రేషన్ దుకాణాలకు దరఖాస్తులు ఆహ్వానం

**మాడుగుల డిసెంబర్ 6 నవ భూమి** మండలం లోని 3 రేషన్ దుకాణాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆర్డీవో రమణ అన్నారు.దరఖాస్తులు %జఅంప్తు్ఘన్ఖుజూఖ్అఖుఎ.ఖజూ.ప్త్రశీజ.అఅ% వెబ్సైట్ ద్వారా డౌన్లోడ్ చేసుకుని వాటిని నింపి , అనంతరం నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయం లో ఈ నెల 13 వ తేదీ లోపు ఇవ్వాలని సూచించారు. వీటికి దరఖాస్తు చేసుకోవడానికి 18 నుంచి 40 సంవత్సరాలు వయస్సు కలిగి ఉండాలని చెప్పారు.

# సీఎం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా రెవెన్యూ సదస్సులు చేపడుతున్నారు: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

### నందివాడ మండలం పెదలింగాల గ్రామంలో రెవెన్యూ సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే రాము










**నందివాడ డిసెంబర్ 06-నవభూమి:** ఏళ్లుగా ఎదురుచూస్తున్న భూ సమస్యలకు రెవెన్యూ సదస్సులతో పరిష్కారమవుతాయని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తెలియచేశారు.

నందివాడ మండలం పెదలింగాల గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే రాము శుక్రవారం శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుండి భూ సమస్యల అర్జీలను ఎమ్మెల్యే రాము స్వీకరించారు.కార్యక్రమంలో భాగంగా జరిగిన సభలో ఎమ్మెల్యే రాము మాట్లాడారు..జగన్ పాలనలో తుపాకీలు గురిపెట్టి ఆస్తులు కొట్టేశారని ఆరోపించారు. ఐదేళ్ల ప్రైవేట్ ఆస్తులు కొల్లగొట్టారని, ప్రభుత్వ ఖజానా లూటీ చేశారని మండిపడ్డారు. లంచాల పేరుతో రైతులను ఇబ్బందిపెడితే కఠినచర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే రాము హెచ్చరించారు.

వైసీపీ హయాంలో రీసర్వే పేరిట భూములు కొట్టేశారని ఆరోపించారు. రీసర్వే పేరుతో ఊరికో భూబకాసురుడిని తయారుచేశారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఆస్తులు జగన్ కొల్లగొడితే గ్రామాల్లో స్థానిక వైసీపీ నేతలు మేసేశారని విమర్శించారు. కబ్జాకు ప్రయత్నించినా, బెదిరించినా సమగ్ర భూకబ్జాల నియంత్రణ చట్టంతో శిక్షలు ఉంటాయని అన్నారు.భూకబ్జాలపై పదేళ్ల నుంచి 14ఏళ్ల వరకు జైలుశిక్ష పడేలా చట్టాన్ని తెచ్చామని ఎమ్మెల్యే రాము హెచ్చరించారు.

రెవెన్యూ సదస్సులో మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు,టిడిపి నాయకులు చాట్రగడ్డ రవికుమార్,తాసిల్దార్ ఎన్.గురు మూర్తిరెడ్డి,ఎండిఓ పి.మల్లేశ్వరి,మండల స్పెషల్ ఆఫీసర్ ఆర్.వెంకటరావు, ఈఓపిఆర్డ్ ఎంఈ అమీర్ బాషా, ఎం ఆర్ ఐ వివిపిఎస్.గణేష్ , పెద లింగాల టిడిపి నాయకులు కగ్గ రామారావు, తాతనేని మురళి, గండికోట నరసింహారావు, కలపాల భద్రరావు, నాని, కుంటం రాజు, రెవెన్యూ అధికారులు ఉద్యోగులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఐదో రోజు ఎమ్మెల్యే రాము 'మీకోసం..మీ వెనిగండ్ల'

- పట్టణంలో పారిశుద్ధ్య మెరుగుకు ప్రజలు సహకరించాలి..ఎమ్మెల్యే రాము
- ప్రజల భాగస్వామ్యం ఉంటేనే..పట్టణ అభివృద్ధికి చేస్తున్న కృషిలో మంచి ఫలితాలు

**గుడివాడ డిసెంబర్ 06 నవభూమి :** పట్టణంలో పారిశుధ్య మెరుగుకు పురపాలక సంఘం తీసుకుంటున్న చర్యలకు ప్రజలు సహకరించాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పిలుపునిచ్చారు.

"మీకోసం.. మీ వెనిగండ్ల" ఐదో రోజు ఉదయపు పర్యటనలో ఎమ్మెల్యే రాము శుక్రవారం ఉదయం పాల్గొన్నారు. మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాసరావుతో కలిసి ఉదయం 6:30 నుండి ద్విచక్ర వాహనంపై..టైలరింగ్ స్ట్రీట్.. పోస్ట్ ఆఫీస్ రోడ్డు.. ఏలూరు రోడ్డు.. బస్టాండ్ సెంటర్.. ఎస్బిఐ బ్యాంకు రోడ్డులలో ఎమ్మెల్యే రాము పర్యటించారు. మున్సిపల్ అధికారులు ఎన్ని చర్యలు తీసుకుంటున్న టైలరింగ్ స్ట్రీట్ వద్ద భారీగా చెత్త పేరుకుపోతుడడంతో ఎమ్మెల్యే రాము అసహనం వ్యక్తం చేశారు. టైలరింగ్ స్ట్రీట్ పరిసర ప్రాంతాల ప్రజలు..దుకాణదారులు రోడ్లపై చెత్త వెయ్యకుండా..చర్యలు తీసుకోవాలన్నారు. పరిస్థితుల్లో మార్పు రాకుంటే రోడ్లపై చెత్త వేసేవారికి జరిమానాలు విధించాలని ఎమ్మెల్యే రాము.. కమిషనర్ కు సూచించారు.

అనంతరం ఏజీకే స్కూల్ వద్ద గల అన్నా క్యాంటీన్ లో ఉదయపు అల్పాహారాన్ని ఎమ్మెల్యే రాము పరిశీలించారు. ఈ సందర్భంగా అల్పాహారం తినేందుకు వచ్చిన ప్రజలతో ఎమ్మెల్యే రాము మాట్లాడారు.అల్పాహారం ఎలా ఉంటుందని అడిగి తెలుసుకున్నారు. ఉదయం అల్పాహారంతో పాటుగా మధ్యాహ్నం,రాత్రి భోజనం రుచిగా రుచిగా ఉంటుందని ప్రజలు తెలపడంతో ఎమ్మెల్యే రాము హర్షం వ్యక్తం చేశారు.

మన గుడివాడ అభివృద్ధికి ప్రభుత్వం, అధికారులు చేస్తున్న కృషికి ప్రజలు కూడా తమ వంతు





సహకారం అందించినప్పుడే మంచి ఫలితాలు వస్తాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, ఎమ్మెల్యే రాము వ్యక్తిగత సిబ్బంది పాల్గొన్నారు.

# యుగాలు గడిచినా వన్నె తగ్గని వజ్రం.. భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

- గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము
- టిడిపి కార్యాలయం ప్రజావేదికలో ఘనంగా అంబేద్కర్ 68వ వర్ధంతి
- మహనీయుడు అంబేద్కర్‌కు నివాళులర్పించిన.. కూటమి నేతలు

**గుడివాడ నవంబర్ 06 నవభూమి:** తరాలు మారిన.. యుగాలు గడిచిన.. వన్నె తగ్గని వజ్రం, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కొనియాడారు.

గుడివాడ ఏలూరు రోడ్డులోని టిడిపి కార్యాలయం ప్రజా వేదికలో శుక్రవారం అంబేద్కర్ 68వ వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము, ఏపీ ఎస్.డబ్ల్యూ.సి చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్.. పలువురు కూటమి నేతలు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలతో నివాళు లర్పించారు.

అనంతరం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మీడియాతో మాట్లాడారు..భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చేసిన సేవలు ఎన్నటికీ మరువలేనివన్నారు.న్యాయం, సమానత్వంతో కూడిన సమాజం కోసం అంబేద్కర్ ఎంతో కృషి చేశారని కొనియాడారు.బడుగు, బలహీన వర్గాల సముద్ధరణకు ఆజన్మాంతం పాటుపడిన డాక్టర్ అంబేద్కర్ ఎంతో మందికి ఆదర్శప్రాయుడన్నారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగానే సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమిపాలన సాగుతుందని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు.

ఏపీ ఎస్ డబ్ల్యు సి చైర్మన్ రావి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాతగా ఆయన తరతరాలకు గుర్తుండిపోయే సేవలను దేశానికి అందించి, భావితరాలకు స్ఫూర్తి దాతగా నిలిచారన్నారు.

ఈ కార్యక్రమంలో గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళి, కలింగ కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జాడి నాగరాజు, టిడిపి నాయకులు కంచర్ల సుధాకర్, గుత్తా చంటి, దాసు శ్యామ్ కుమార్,మెరుగు





మోజస్, గద్దం ప్రకాష్ దాస్, చేకూరు జగన్మోహన్ రావు, అల్లాడ శ్రీనివాస్, కైలా రంజిత్ కుమార్, అడుసుమిల్లి శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి, చాట్రగడ్డ రవికుమార్, డేవిడ్, రామిదేని వేణుబాబు, నీరుదు సురేష్, కొడాలి బాలు, పలువురు కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులను ప్రజానీకం సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యే వెనిగండ్ల



**గుడ్లవల్లేరు డిసెంబర్06 నవభూమి:** భూ సమస్యల పరిష్కారానికి గ్రామ గ్రామాన నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు, ప్రజానీకం సద్వినియోగం చేసుకొని తమ భూ సమస్యలకు పరిష్కారం పొందాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు.

గుడ్లవల్లేరు మండలం చంద్రాల గ్రామంలో రెవెన్యూ సదస్సులను ఎమ్మెల్యే రాము శుక్రవారం ప్రారంభించారు. ముందుగా ఏపీ ఎస్డబ్ల్యుసి చైర్మన్ రావి వెంకటేశ్వరరావుతో కలిసి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాలకు నివాళులర్పించిన ఎమ్మెల్యే రాము.. భూ సమస్యల అర్జీలను పరిశీలించారు.

ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడారు... తమ కష్టాలు తీరుస్తాడని నమ్మిన ప్రజలు సీఎం చంద్రబాబుకు మద్దతుగా నిలిచి కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీలతో గెలిపించారని ఎమ్మెల్యే రాము అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు. 2047కల్లా రాష్ట్రాన్ని నెంబర్ వన్ స్థానంలో నిలిపే దిశగా సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు.ప్రజలు తమ ఆస్తులపై హక్కులు కోల్పోయేలా ప్రవేశపెట్టిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేయడమే కాకుండా.. ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న పొలాలు, భూముల సమస్యల పరిష్కారానికి గ్రామ గ్రామాన ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందని ఎమ్మెల్యే రాము తెలియచేశారు.

ఎస్డబ్ల్యుసి చైర్మన్ రావి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు చాలా ఉపయోగపడతాయని ఇంతటి మంచి అవకాశాన్ని గ్రామాల్లోని ప్రజలు రైతులు సద్వినియోగం







చేసుకోవాలన్నారు. జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ మాట్లాడుతూ నేటి నుంచి ప్రతి మండలంలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని... సదస్సులో ప్రజల నుండి వచ్చిన అర్జీల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుడ్లవల్లేరు మండల ప్రత్యేక అధికారి చిరంజీవి, గుడివాడ ఆర్డిఓ బాల సుబ్రహ్మణ్యం, గుడ్లవల్లేరు తాసిల్దార్ లోకరాజు, గుడ్లవల్లేరు ఎంపీడీవో సారథి,చంద్రాల గ్రామ సర్పంచ్ అర్జున రావు,గ్రామ పెద్దలు అడుసుమిల్లి రామ మోహన్ రావు (చిట్టి బాబు), రెవెన్యూ శాఖ అధికారులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, రెవెన్యూ శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

## మన్నేపల్లి రఘుకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు,అభిమానులు



**నెల్లూరు,డిసెంబర్ 6,(నవభూమి)::** నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని తెలుగుదేశం పార్టీ 30,31,32వ డివిజన్ల క్లస్టర్ ఇంచార్జ్ మన్నేపల్లి రఘు జన్మదినం సందర్భంగా 30వ డివిజన్లోని ఏవీకే ఎస్టేట్స్ దగ్గర తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మన్నేపల్లి రఘు జన్మదినం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదినం వేడుకల్లో ఆయన బంధుమిత్రులు, అభిమానులు,నాయకులు పాల్గొని.. భారీ కేక్ కట్ చేసి.. శాలువాలతో ఘనంగా సత్కరించి.. పుష్పగుచ్చాలు అందజేసి మన్నేపల్లి రఘుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. 30వ డివిజన్లో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద మన్నేపల్లి రఘు అభిమానులు, బంధుమిత్రులు,నాయకులతో సందడి వాతావరణం కనిపించింది. మన్నేపల్లి రఘు ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని.. తెలుగుదేశం పార్టీ నాయకులు, అభిమానులు, బంధుమిత్రులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వందలాదిమంది అభిమానులు, బంధుమిత్రులు,స్థానిక ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## రంగయ్యప్పారావుపేట రోడ్డుకు మోక్షం సోషల్ మీడియాలో పోస్టుకు స్పందించిన ఎమ్మెల్యే, విప్ యార్లగడ్డ వెంకట్రావు



**హనుమాన్ జంక్షన్, డిసెంబర్ 6-నవభూమి :** ప్రధాన రహదారి గోతుల మయంగా మారడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న బాపులపాడు మండలం రంగయ్యపేట గ్రామస్తులకు ఊరట లభించనుంది. అప్పారావుపేట రోడ్డు ఇబ్బందులను గ్రామానికి చెందిన పరుచూరి రామకృష్ణ ఇటీవల సోషల్ మీడియాలో గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన ఆయన రోడ్డు సమస్యను పరిష్కరిస్తానని సోషల్ మీడియా వేదికగా హామీ ఇచ్చారు. ఈ మేరకు శుక్రవారం మధ్యాహ్నం సీనియర్ జర్నలిస్టు రాజశేఖర్ పరామర్శించేందుకు హనుమాన్ జంక్షన్ వచ్చిన యార్లగడ్డ వెంకట్రావు దృష్టికి ఈ సమస్యను పరిచూరి రామకృష్ణ తీసుకువెళ్ళి సోషల్ మీడియాలో స్పందించినందుకు ధన్యవాదాలు తెలిపారు. వెంటనే స్పందించిన యార్లగడ్డ రహదారి సమస్యపై ఇప్పటికి అధికారులతో మాట్లాడానని తెలిపారు. వారం రోజుల్లో అప్పారావుపేట రోడ్డు పునర్నిర్మాణ పనులు ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## మణికేశ్వరంలో రెవెన్యూ సదస్సు

**మణికేశ్వరం, డిసెంబర్ 6 (నవ భూమి):** అద్దంకి మండలం మణికేశ్వరం గ్రామంలో అధికారులు రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో గ్రామంలోని భూ యజమానుల దగ్గరనుండి వివిధ సమస్యలపై అద్దంకి మండల తహసీల్దార్ శ్రీ చరణ్ అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి భీమయ్య, నియోజకవర్గ ఐటీడీపి అధ్యక్షులు కరిముల్లా, గ్రామస్తులు పాల్గొన్నారు.



## సమసమాజ స్వాప్నికుడు భారతరత్న అంబేద్కర్: స్పెషల్ ఆఫీసర్ భీమయ్య



**మణికేశ్వరం, డిసెంబర్ 6 (నవభూమి)** భారత రత్న డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా మండలంలోని మణికేశ్వరం గ్రామంలో స్థానిక ఎస్సీ కాలనీలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన మండల ప్రత్యేకాధికారి ఎల్ భీమయ్య అద్దంకి తహసీల్దార్ శ్రీ చరణ్ నియోజకవర్గ ఐటిడిపి అధ్యక్షుడు షేక్ కరిముల్లా గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల స్పెషల్ ఆఫీసర్ భీమయ్య మాట్లాడుతూ, రాజ్యాంగంలో అంబేద్కర్ గారు కల్పించిన పౌరహక్కులు, ఆదేశిక సూత్రాలు నేటికీ, ఏనాటికీ ప్రజలకు రక్షణగానే నిలుస్తాయని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాతగా ఆయన తరతరాలకు గుర్తుండిపోయే సేవలను దేశానికి అందించారు. భావితరాలకు స్ఫూర్తి దాతగా నిలిచారు అని కొనియాడారు. తహసీల్దార్ శ్రీ చరణ్ మాట్లాడుతూ భారతదేశంలో పుట్టిన ఒక గొప్ప మేధావిగా, మానవతా విలువలు మూర్తీభవించిన మహా మనిషిగా ప్రపంచం కొనియాడిన మహనీయుడు అంబేద్కర్ గారు చూపిన మార్గంలో మనమందరం ముందుకు కొనసాగాలని అన్నారు, అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఈ సంకల్పం ప్రతి ఒక్కరూ ఆచరించాలని కోరారు. ఇదే అంబేద్కర్ కు మనమిచ్చే నిజమైన నివాళులు అని కొనియాడారు.

## రెవెన్యూ సదస్సులో పాల్గొన్న.. తాసిల్దార్ సుబ్బారెడ్డి



**బొడ్డువానిపాలెం, డిసెంబర్ 6 (నవ భూమి)** బొడ్డువాని పాలెం గ్రామంలో శుక్రవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ జి.వి సుబ్బారెడ్డి పాల్గొని రెవెన్యూ పరంగా సమస్యలు ఉన్న అర్జీ ప్రజలనుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించడం జరుగుతుందని తాసిల్దార్ సుబ్బారెడ్డి తెలియచేశారు. ఆ దిశగా సిబ్బందికి సూచనలు చేయడం జరిగిందని తాసిల్దార్ చెప్పారు. భూ సమస్యలపై వచ్చిన ప్రజలకు అక్కడికక్కడే సమస్యలను పరిష్కరించాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని ఆయన తెలియజేశారు.

## మేదరమెట్లలో ఉరివేసుకొని యువతి ఆత్మహత్య .. సీఐ మల్లికార్జునరావు

**మేదరమెట్ల, డిసెంబర్ 6 (నవ భూమి)** మేదరమెట్ల గ్రామంలోని స్థానిక దర్గా సెంటర్ నందు బీహార్ రాష్ట్రానికి చెందిన సలీమా ఖాతుమ్ శుక్రవారం ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో రూరల్ సీఐ మల్లికార్జునరావు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. అయితే మృతురాలు ఇంట్లో గడి పెట్టుకొని ఆత్మహత్యకు పాల్పడటంతో స్థానికుల సహకారంతో పోలీసులు తలుపులు తెరిచారు. అనంతరం యువతి ఆత్మహత్య చేసుకున్న తీరును సీఐ క్షుణ్ణంగా ఇన్వెస్టిగేషన్ చేశారు. స్థానికుల నుంచి వివరాలను అడిగి తెలుసుకున్నారు. భార్యాభర్తల మధ్య కలహాలతోనే ఆమె ఆత్మహత్య చేసుకుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. గత కొంతకాలంగా భర్త దూరంగా ఉంటున్నాడని వారు పోలీసులకు తెలిపారు. మృతురాలికి (8) సంవత్సరాలు వయసు గల కూతురు కూడా ఉంది. తల్లి కోసం ఆ చిన్నారి రోదిస్తున్న తీరు స్థానికులను కంటతడి పెట్టించింది. మృతదేహాన్ని అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



## చదువుల తల్లికి కమ్మవారి ఐక్య సేవా సమితి వారి ఆర్థిక చేయూత



**హనుమాన్ జంక్షన్, డిసెంబర్ 6-నవభూమి :** హనుమాన్ జంక్షన్ కు చెందిన కమ్మవారి ఐక్య సేవా సమితి ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో వెలగపూడి లక్ష్మీ గాయత్రి ఉన్నత విద్యకు రూ. 40,336/- ఆర్థిక సహాయం అందించడం జరిగింది. తూర్పుగోదావరి జిల్లా, వేమగిరి మండలం, ధవలేశ్వరం గ్రామానికి చెందిన వెలగపూడి లక్ష్మీ గాయత్రి తండ్రి (లేట్) బ్రహ్మాజీ శ్రీ గోసలైట్స్ మెడికల్ అకాడమీ లో సీనియర్ ఇంటర్ బైపిసి చదువుతోంది. మొదటి సంవత్సరం 'ఎ' గ్రేడ్ లో ఉత్తీర్ణత సాధించింది. తండ్రి అకాలమరణం తల్లి డైలీ లేబర్ గా పనిచేస్తుంది అందువలన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆర్థిక సహాయం అందించవలసిందిగా సమితికి విజ్ఞప్తి చేశారు. తక్షణమే స్పందించిన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పరుచూరి రామకృష్ణ చెక్కును తల్లి సుబ్బలక్ష్మికి శుక్రవారం హనుమాన్ జంక్షన్ లో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సమితి గౌరవ సలహాదారులు అట్లూరి రాజశేఖర్ మాట్లాడుతూ సమితి ద్వారా గత ఐదు సంవత్సరాలుగా నిరుపేద విద్యార్థులకు ఉన్నత విద్యకు ఆర్థిక సహాయం, నిరుపేదలకు వైద్య సహాయం అందజేస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పరుచూరి రామకృష్ణ, పొట్లూరి శ్రీ సత్య ఫణీంద్ర కుమార్, పొట్లూరు బెనర్జీ, తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్ కలాం ఫౌండేషన్ కర్లపాలెం ద్వారా.. ప్రతి శుక్రవారం సేవలు



**కర్లపాలెం, డిసెంబర్ 6 (నవ భూమి):** అబ్దుల్ కలాం ఫౌండేషన్ కర్లపాలెం ద్వారా ప్రతి శుక్రవారం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఫౌండేషన్ ప్రెసిడెంట్ ,గ్రామ ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష తెలిపారు. కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో పిట్టలవానిపాలెం ఛందోలు గ్రామానికి చెందిన పేద మహిళకు 10 కేజీల బియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పఠాన్ అహ్మద్ బాష మాట్లాడుతూ పేదలకు ప్రతి శుక్రవారం బియ్యం ,నిత్యావసర సరుకులు ,దుప్పట్లు ,అనారోగ్యంగాఉన్న వారికి ఆర్థిక చేయూత అందించడం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ సిలార్, షేక్ ఇబ్రహీం, బహదూర్ బాష,షేక్ హబీబ్,షేక్ జిలాని తదితరులు పాల్గొన్నారు.

## ఇంట్లోకి రానివ్వని అత్తమామలు

**లేపాక్షి-నవభూమి:** మహిళా సర్పంచకే అత్తింటి వేధింపులు తప్పలేదు. భర్త మృతితో పుట్టెడు దుఃఖంలో ఉన్న ఆమెను అత్తమామలు, వారి పిల్లలు వేధించసాగారు. ఇంట్లోకి రావద్దంటూ బయటకు పంపారు. ఇంటికి తాళం వేయడంతో ఇద్దరు కుమార్తెలతో కలిసి మహిళా సర్పంచ నిరసనకు దిగారు. మండలంలోని శిరివరం గ్రామ పంచాయతీ మహిళా సర్పంచ నేత్రావతి దుస్థితి ఇది. ఆమె భర్త శ్రీనివాసులు గతేడాది మార్చిలో అనారోగ్యంతో మృతిచెందారు. అప్పటి నుంచి ఉమ్మడిగా ఉన్న కుటుంబంలో అత్తమామలు చెన్నమ్మ, జయన్నతోపాటు వారి కుమారుల నుంచి సర్పంచ నేత్రావతికి వేధింపులు మొదలయ్యాయి. వేరుగా ఉండాలని గొడవకు దిగుతున్నారని బాధితురాలు వాపోయారు. ఐదు నెలల క్రితం ఇదే గ్రామంలో ఇంటిని అద్దెకు తీసుకుని, బిడ్డలతో కలిసి వేరుగా ఉంటున్నారు. అద్దె ఇంట్లో సౌకర్యాలు సరిగా లేకపోవడంతో భర్త ఇంట్లోనే వంట వండుకుని, స్నానాలు చేసేవారు. ఇటీవల ఇంట్లోకి రాకూడదంటూ అత్తమామలు, వారి కుమారులు గొడవ చేశారు. ఇంటికి తాళం వేసుకున్నారు. దీంతో సర్పంచ ఈనెల 5వ తేదీన ఆ ఇంటి ముందు నిరసన చేపట్టారు. ఆ విషయం సోషల్ మీడియాలో వైరల్ అయింది. తన వాటా తనకు ఇవ్వాలంటూ నేత్రావతి.. గ్రామంలో పెద్దమనుషుల వద్ద పంచాయితీ పెట్టినా న్యాయం చేకూరలేదు. దీంతో ఆమెను ఆర్థిక ఇబ్బందులు చుట్టుముట్టాయి.

# ప్రతిఒక్కరు టిడిపి సభ్యత్వం తప్పనిసరిగా చేయించుకోవాలి

-తెలుగుదేశం పార్టీ నేతలు మట్ల రామయ్య, లక్ష్మయ్య

-రామలక్ష్మణులు ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం



**ఉదయగిరి,డిసెంబర్ 6,(నవభూమి)::** ఉదయగిరి నియోజకవర్గం మండల కేంద్రంలో బీసీ కాలనీ ప్రాంతంలో మట్ల రామయ్య లక్ష్మయ్య సోదరులు కలిసి తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కోసం గడపగడపకు వెళ్లి.. అవగాహన కల్పించి.. తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు.అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ కేవలం వంద రూపాయలు చెల్లించి తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు చేసుకుంటే.. రెండు సంవత్సరాల పాటు ఐదు లక్షల రూపాయల వరకు ప్రమాద భీమా లభిస్తుందని,ప్రతిఒక్కరు సభ్యత్వం తప్పనిసరిగా చేయించుకోవాలని కోరారు.ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు రామ లక్ష్మణ్ సోదరులు సభ్యత్వ నమోదు కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలియజేశారు. గతంలో ఉన్న పాత కార్డులను కూడా రెన్యువల్ చేయించుకోవాలని తెలియజేశారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి:సుభాషి



**అమలాపురం. డిసెంబర్6(నవ భూమి ప్రతినిధి):** అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు. కృషి చేయాలని అమలాపురం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ అయితా బత్తుల సుభాషిని పేర్కొన్నారు.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో అయితా బత్తుల సుభాషిని ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో ఆమె పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలులేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రచించడం ద్వారా దేశంలోని . పేద వర్గాల అభ్యున్నతికి. అంబేద్కర్ ఎంతో కృషి చేశారన్నారు . ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యులు యార్లగడ్డ రవీంద్ర. మెహబూబా షకీ లా. నిమ్మకాయల ప్రసాద్. వాస్కా బాబు. పులుసుగంటి ప్రకాష్. కటోజు శ్రీనివాస్. మొల్లేటి త్రిమూర్తులు .నిమ్మకాయల వెంకటేశ్వరరావు .అయితా బత్తుల కుమార్ సింగ్. తదితరులు పాల్గొన్నారు.

# భారతావనికి స్వపరిపాలన రూపకల్పన రాజ్యాంగబద్ధం చేసిన మహనీయుడు అంబేద్కర్

## కలెక్టర్ మహేష్ కుమార్

**అమలాపురం. డిసెంబర్6 .(నవభూమి జిల్లా ప్రతినిధి).** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ కాంస్య విగ్రహానికి కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ పూల మాల లేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ భారతావనికి స్వపరిపాలన రూపకల్పనను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగబద్ధం చేశారని ఆయన దేశానికి రాజ్యాంగాన్ని రూపొందించడంలో ప్రముఖ పాత్రలో ఆయన ఎంతగానో శ్రమించారని రాజ్యాంగంలో ప్రభుత్వ విధివిధానాలు రాజ్యాంగ సభల రూపకల్పనకు పాటు పీడిత ప్రజల ఆశయాలను ప్రతిబింబించేలా రాజ్యాంగాన్ని లిఖించారని రాజ్యాంగం అంటే దేశానికి ప్రజల కరదీపకలాంటిది దేశం సర్వసత్తాక సార్వభౌమధికార దేశంగా ప్రగతి వైపు రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ వల్ల అడుగులు వేస్తోందన్నారు రాజ్యాంగాన్ని ఆధునిక ప్రజాస్వామ్య చరిత్రలో గొప్ప విశిష్టత స్థానం ఉందన్నారు రాజ్యాంగ మౌలిక లక్ష్యం సామాజిక ఆర్థిక రాజకీయ న్యాయాన్ని అందరికీ అందించడమే అన్నారు అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలను అందులో చేర్చి భారత రాజ్యాంగ జతగా గుర్తించబడ్డారని ఆయన అన్ని వర్గాల ప్రజల సమస్యలు కు పరిష్కారం చూపారని మానవీయ విలువలతో కూడిన జీవన విధానాన్ని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గడిపారన్నారు. అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి వి మదన మోహన్ రావు మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి తల్లి జన్మనిస్తే మనకు అంబేద్కర్ రాజ్యాంగం జీవితాన్ని ప్రసాదించారన్నారు. ఆయన సామాజిక ఆర్థిక రాజకీయ అంతరాలపై సాహిత్యాన్ని మనకు అందించిన బహు ముఖ ప్రజ్ఞశాలి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అన్నారు కుల వ్యవస్థలో సామాజిక అసమానతలపై అలుపెరగని పోరాటం చేసిన గొప్ప నాయకుడు అని అందుకే ఐక్యరాజ్యసమితి అంబేద్కర్ ని ప్రపంచ మేధావిగా గుర్తించిందని అందుకే ఆయన జయంతిని ప్రపంచ విజ్ఞాన దినోత్సవం గా ప్రకటించటం



మనందరికీ గర్వించుదగ్గ విషయం అన్ని వర్గాల కు హక్కులు కల్పించిన విశ్వ మానవుడుగా కీర్తించబడ్డారన్నారు నేడు మనమంతా రాజ్యాంగం కల్పించిన హక్కులతో విలాస జీవితాలు అనుభవిస్తున్న మనీ బలహీన వర్గాల సామాజిక ఆర్థిక సమానత్వ సాధన కోసం స్వేచ్ఛ సమానత్వ సోదర భావం అనే రాజ్యాంగం స్ఫూర్తితో ముందుకు సాగారన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో కాశీ విశ్వేశ్వర రావు ఐసిడిఎస్ పీడీ ఎం జాన్సీ రాణి కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు

# గ్రామాల్లో రెవెన్యూ గ్రామ సదస్సులు



**కౌతాళం, డిసెంబర్ 06(నవభూమి న్యూస్ ):** మండలంలోని చిరుతపల్లి ,మల్లన్న హట్టి గ్రామాల్లో శుక్రవారం రెవిన్యూ గ్రామ సదస్సులు నిర్వహించారు. రైతులకు ఉన్న ప్రధాన సమస్యల్లో భూ సమస్య ఒకటి అలాంటి వాటి సమస్యలను 33 రోజుల్లో తీర్చుడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రతి ఊరిలో గ్రామ సదస్సు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారని తహసిల్దార్ మల్లికార్జున స్వామి తెలిపారు. ఈ గ్రామ సదస్సులో (1)రికార్డుల్లో పేరు నమోదు చేసుకొని కొరకు, (2)వారసత్వపు ఆస్తిలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు,(3) రెవెన్యూ రికార్డులో పట్టాదారు పేరు తప్పులను సరి చేసుకొనుట కొరకు, (4)గ్రామంలో పంజాబీ గుర్రైన అక్రమణాలను తొలగించేటందుకు అర్జీలను స్వీకరించిన పిటిషనరకు ఇప్పుడే రసీదు ఇచ్చి ఆ సమస్యలను త్వరితగా పరిష్కారం చూపించేందుకే కార్యక్రమం ప్రభుత్వం నిర్వహించిందని తహసిల్దార్ తెలిపారు.ఈ సమావేశంలో రైతులు మరియు భూ సమస్యలు ఉన్న వ్యక్తులు పాల్గొని వారి సమస్యలను అర్జీ రూపంలో తెలియజేసి రసీదుని రూపంలో పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రజనీకాంత్ రెడ్డి , రు. ఈ కార్యక్రమంలోవీఆర్ఓ సునీల్ , మండల సర్వేర్ బసవరాజ్ పాల్గొన్నారు.



# ఘనంగా అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు

**కౌతాళం, డిసెంబర్ 06(నవభూమి న్యూస్ ):** మండలంలో దళిత సమాఖ్య మండల కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలను శు క్రవారం చేపట్టారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అణగారిన జాతికి ఆయన చేసిన సేవను కొనియాడారు. దళిత జాతి కోసం మాత్రమే కాక యావత్ భారత ప్రజల బాగుకోసం రాజ్యాంగాన్ని నిర్మించారన్నారు.

ఈ సమావేశంలో దళితులు ఎదుర్కుంటున్న సమస్యల గురించి గ్రామ మరియు మండల కమిటీ నాయకులతో చర్చించడం జరిగిందన్నారు. గ్రామాలలో అంటరానితనం హెూటల్‌లో రెండు గ్లాసుపద్ధతులు ఎస్సీ కాలనీలో సమస్యలు . గురించి చర్చించడం జరిగింది. ఈ సమస్యలపై దృష్టి సారించాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో దళిత సమాఖ్య మండల కమిటీ నాయకులు విజయ మోహన్ కుమార్, కౌతాళం గ్రామ సర్పంచ్ పాల్ దినకర్ మరలిముకేష్. కత్రికి ప్రకాష్,లింగలదిన్నె నాగరాజు, చూడి అబ్రహాం, గుడికంబలి మారెప్ప, బళ్ళారి, బాపురం ఉలిగప్ప, సులేకేరి బీమ, అగసలదిన్నె బసవ, బదినేహాలు దేవేంద్రప్ప పాల్గొన్నారు.

# మిరప రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి: సీపీఐనాయకులు

**కౌతాళం, డిసెంబర్ 06(నవభూమి న్యూస్ ):** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అనుబంధ సంస్థ ఏపీ రైతు సంఘం పిలుపుమేరకు మండల పరిధిలోని మిరప పంటలు రైతులు సమక్షంలో పరిశీలించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ మండల కార్యదర్శి ఈరన్న అధ్యక్షతన వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి తిమ్మయ్య , తాలూకా అధ్యక్షులు ఎం గోపాల్ మాట్లాడుతూ శుక్రవారం మిరప పంటను పరిశీలించారు. ఈ పంటకు దాదాపు ఒక ఎకరాకి లక్ష రూపాయలు పెట్టుబడి పెట్టడం జరిగిందని, ఈ పంటను చూస్తే పూర్తిగా రైతులు నష్టపోవడం జరిగిందన్నారు. ఇప్పటికే రైతులు పెట్టుబడికి అప్పులు తెచ్చి వడ్డీకి కూడా సరిపోవడం లేదు కానీ రైతులు పైన స్పందించి ప్రభుత్వమే ఒక కింటానికి 30000 కల్పించాలని మీరు డిమాండ్ చేయడం జరిగింది రైతులు కాపు రుణాలు తీసుకున్న అప్పులు పూర్తిగా రద్దు చేయాలని అదే విధంగా ఇప్పుడు వచ్చిన కొత్త ప్రభుత్వం అన్నదాత సుఖీభవ రైతు పెట్టబడుసాయం కింద 20 వేల రూపాయలు రైతు ఒక అకౌంట్లో జమ చేయాలి కేంద్రము సంబంధము లేకుండా రైతు అకౌంట్లో జమ చేయాలి కౌతల మండలం కరువు మండల ప్రకటించారు కానీ ఇంతవరకు చర్యలు చేపట్టడం లేదు వెంటనే నష్టపోయిన రైతులకు ఒక ఎకరాకు 50 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు ఈరన్న, నరసప్ప, రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

